TGTEL/26/A2635

వాస్తవాలు పలుకు DD9 వార్త

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి: 02 | సంచిక: 112 | 04-08-2026 | శుక్రవారం | పేజీలు: 08 | వెల: 3/-

‘ఆదివాసీ బిడ్డకు న్యాయం చేయలేరా?’



- మంత్రి సీతక్కను ప్రశ్నించిన తనీష్ అల్లాడి
- చౌటప్పగూడెంలో శిరీష సమాధి వద్ద నివాళులు
- ఆదివాసీ ఆడబిడ్డకు న్యాయం చేయాలని డిమాండ్
- రెండు రోజుల్లో ఆసుపత్రిపై చర్యలు లేకపోతే జనసేన ఆందోళన

8



‘సీఎం రేవంత్‌రెడ్డి హైకమాండ్‌ను బ్లాక్‌మెయిల్ చేశారు’

- తన వివరణ తీసుకోకుండానే బర్తరఫ్ నిర్ణయం
- ఎలాంటి తప్పు చేయలేదని కొండా సురేఖ స్పష్టం
- బర్తరఫ్ కారణం కూడా చెప్పలేదని ఆగ్రహం
- హైకమాండ్‌కు తనను తొలగించే ఉద్దేశం లేదని వెల్లడి
- రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేశారని ఆరోపణ
- రాజీనామా చేయాలంటూ ఒత్తిడి తెచ్చారని వ్యాఖ్య
- తనతో పాటు సుమంత్‌పై కుట్ర చేశారని ఆరోపణ
- పొంగులేటి, వేం నరేందర్‌రెడ్డిపై తీవ్ర ఆరోపణలు
- సీఎం సోదరులు కక్షగట్టారని కొండా సురేఖ వ్యాఖ్య
- సుమంత్ కుటుంబాన్ని పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణ

హైదరాబాద్, (డిడి9 వార్త):

మంత్రి పదవి నుంచి తనను తొలగించాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ హైకమాండ్‌ను బ్లాక్‌మెయిల్ చేశారని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. తన వివరణ తీసుకోకుండానే బర్తరఫ్ నిర్ణయం తీసుకున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను మంత్రివర్గం నుంచి తొలగించాలంటూ సీఎం గవర్నర్‌కు లేఖ పంపిన నేపథ్యంలో కొండా సురేఖ మీడియా సమావేశం నిర్వహించారు. తనపై ఎలాంటి తప్పు లేకపోయినా.. బర్తరఫ్ చేయడానికి కారణం ఏమిటో చెప్పకుండా నిర్ణయం తీసుకోవడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ‘‘ఉరిశిక్ష పడిన ముద్దాయిని కూడా చివరి కోరిక ఏంటని అడుగుతారు. కానీ నా వివరణ మిగతా 2లో..

కొండా సురేఖ క్యాబినెట్ బర్తరఫ్?

- మంత్రి పదవి నుంచి తొలగించాలని సీఎం సిఫార్సు
- రాజీనామాకు ససేమిరా అన్న సురేఖ
- గవర్నర్‌కు రేవంత్‌రెడ్డి లేఖ
- సురేఖను బర్తరఫ్ చేయాలని సీఎం సిఫార్సు
- సీఎం లేఖపై గవర్నర్ నిర్ణయం
- చిన్నారెడ్డిపై కూడా అధిష్ఠానం చర్యలు
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తొలగింపు
- చిన్నారెడ్డి స్థానంలో గద్వాల్ విజయలక్ష్మి
- మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద
- కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి సుధారాణి
- సురేఖ కుమార్తె వ్యాఖ్యలతో మొదలైన వివాదం



హైదరాబాద్, (డిడి9 వార్త):

తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. రాజీనామా చేసేందుకు ఆమె నిరాకరించడంతో బర్తరఫ్ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లాకు లేఖ రాశారు. సురేఖను తక్షణమే మంత్రివర్గం నుంచి తొలగించాలని లేఖలో కోరినట్లు సమాచారం. దీనిపై గవర్నర్ త్వరలో నిర్ణయం తీసుకోనున్నారు.

మరోవైపు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై కూడా కాంగ్రెస్ అధిష్ఠానం చర్యలు తీసుకుంది. ఆయన స్థానంలో జీహెచ్ఎంసీ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్‌పర్సన్‌గా జి. సుధారాణిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

సురేఖ వ్యవహారంలో ఏం జరిగింది?

ఇటీవల పరకాల నియోజకవర్గంలోని గీసుకొండలో జరిగిన ఓ కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె మిగతా 2లో..

పైవేటు పాఠశాలల్లో 25% ఉచిత ప్రవేశాలకు కసరత్తు

- మార్గదర్శకాలు సవరించనున్న ప్రభుత్వం
- రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటుకు సన్నాహాలు
- విద్యా హక్కు చట్టం ప్రకారం ఉచిత ప్రవేశాలు
- నిరుపేద విద్యార్థులకు 25 శాతం సీట్లు
- బడుగు బలహీన వర్గాల పిల్లలకు అవకాశం
- సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం
- బాలల హక్కుల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా సవరణ
- పకడ్బందీ అమలుకు నిబంధనల్లో మార్పులు
- 16 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు
- పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు బాధ్యత
- ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్య కార్యదర్శి శ్యామలరావు



2

లక్ష్మణ రేఖ దాటితే ఎంతటి వారిపైనా చర్యలు

- పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని మల్లు రవి స్పష్టం
- కొండా సురేఖ, చిన్నారెడ్డి ఉదంతాలే ఇందుకు ఉదాహరణ
- ఇద్దరిపై వచ్చిన ఆరోపణలతో క్రమశిక్షణ కమిటీ నివేదిక
- ప్రజాస్వామ్యయుత పరిష్కారం కోసమే నిర్ణయం ఆలస్యమైంది
- కోమటిరెడ్డి సోదరులపై ఫిర్యాదులు వస్తే చర్యలు ఉంటాయి
- కులాల ఆధారంగా కాంగ్రెస్‌లో చర్యలు ఉండవని వెల్లడి
- పార్టీ సమస్యలను కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలి
- సురేఖ పార్టీలోనే కొనసాగాలని కోరుకుంటున్నామని వ్యాఖ్య



హైదరాబాద్, (డిడి9 వార్త):

కాంగ్రెస్ పార్టీలో లక్ష్మణ రేఖ దాటితే ఎంతటి వారిపైనా చర్యలు తప్పవని తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మిగతా 2లో..



2

కాండా సురేఖ బర్తరఫ్ ఆమె స్వీయంకృతాపరాధం

- సురేఖకు పార్టీ, ప్రభుత్వం ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్న శ్రీనివాస్
- అవకాశాలను ఆమె సద్వినియోగం చేసుకోలేదని వ్యాఖ్య
- కుటుంబ సభ్యులను అదుపులో ఉంచుకోవడంలో విఫలమయ్యారని ఆరోపణ



నేపాల్‌లో జల ప్రళయం.. బురదలో కూరుకుపోయిన పవర్ స్టేషన్

- నేపాల్‌లో వరదలకు జెఫ్రే పవర్ సబ్ స్టేషన్ పూర్తిగా ధ్వంసం
- బురదలో కూరుకుపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, యంత్ర పరికరాలు
- వివిధ ప్రాజెక్టుల వద్ద 900 మంది కార్మికుల ఆచూకీ గల్లంతు
- సహాయక చర్యల్లో పాల్గొంటున్న భారత్, చైనా బృందాలు
- జల విద్యుత్‌పై ఆధారపడిన నేపాల్ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర దెబ్బ

2

చిన్నారెడ్డిపై వేటు..మేఘారెడ్డి ఆరోపణలే కారణమా?

- వనపర్తి ఎమ్మెల్యేపై చిన్నారెడ్డి తీవ్ర ఆరోపణలు
- డబ్బులు ఇచ్చి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నారని వ్యాఖ్య
- కాంగ్రెస్ అధిష్ఠానంపైనా చిన్నారెడ్డి విమర్శలు
- తన పనులకు మేఘారెడ్డి అడ్డుపడుతున్నారని ఆరోపణ
- కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపాటు
- ఓపిక నశిస్తే జీవన్‌రెడ్డిలా తిరగబడతానని హెచ్చరిక
- చిన్నారెడ్డి వ్యాఖ్యలపై మేఘారెడ్డి తీవ్ర అభ్యంతరం



2



దేశభక్తిలో మోదీ, అమిత్ షాలకు అసద్ తక్కువేమీ కాదు

- ఎంఐఎం దేశ వ్యతిరేకమనేది దుష్ప్రచారమన్న రేవంత్
- ఓల్డ్‌సిటీ అభివృద్ధిపై అసద్, అక్బర్‌తో చర్చించానని వెల్లడి
- అసద్ సూచించిన అభివృద్ధి పనులను వెంటనే మంజూరు చేయాలని ఆదేశం
- పాతబస్తీ పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని హామీ
- హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు నిర్మించడమే లక్ష్యమని వెల్లడి

హైదరాబాద్, (డిడి9 వార్త):

ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. దేశభక్తి విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలకు అసదుద్దీన్ ఒవైసీ ఏమీ తక్కువ కాదన్నారు. అసద్, ఎంఐఎం దేశానికి వ్యతిరేకమంటూ జరుగుతున్న ప్రచారం దుష్ప్రచారం మాత్రమేనని చెప్పారు.

సైదాబాద్ స్టీల్ బ్రిడ్జిని సీఎం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. అసదుద్దీన్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. ఓల్డ్‌సిటీ అభివృద్ధిపై తాను అసదుద్దీన్, అక్బరుద్దీన్‌తో చర్చించినట్లు తెలిపారు.

గత ప్రభుత్వంపై విమర్శలు

సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి గత ప్రభుత్వం కొబ్బరికాయ కొట్టిందే తప్ప ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని రేవంత్‌రెడ్డి విమర్శించారు. తాను ముఖ్యమంత్రి అయిన తర్వాతే పనులు ముందుకు సాగాయని చెప్పారు. ఇన్నేళ్లలో ఎంతమంది ముఖ్యమంత్రులు ఓల్డ్‌సిటీకి వచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. పాతబస్తీ గల్లీల్లోకి తాను మిగతా 2లో..



మద్యం మత్తులోనే సూసైడ్ నోట్ రాశాను

- ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కేసులో మరో ట్విస్ట్.. మాయమైన ఐఫోన్
- మద్యం మత్తులో రాశానన్న ఉదయ్
- నోట్ ఇప్పుడు ఎక్కడుందో తెలియదని వెల్లడి
- ఆధారాలు ఐఫోన్‌లో ఉన్నాయన్న వాదన
- ఫోన్ కూడా కనిపించకపోవడంతో అనుమానాలు

హైదరాబాద్, (డిడి9 వార్త):

ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి వ్యవహారంలో దర్యాప్తు కొత్త మలుపు తిరిగింది. ఆయన రాసినట్లు ప్రచారంలోకి వచ్చిన సూసైడ్ నోట్, అందులో పేర్కొన్న అంశాలకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయని చెబుతున్న ఐఫోన్ ఇప్పుడు దర్యాప్తులో కీలకంగా మారాయి. ఈ రెండు అంశాలపై పోలీసులు దృష్టి సారించడంతో కేసులో మరిన్ని అనుమానాలు తెరపైకి వచ్చాయి. సూసైడ్ నోట్ వ్యవహారంపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఉదయ్ కృష్ణారెడ్డిని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. తాను మద్యం మత్తులో ఉన్న సమయంలో ఆ నోట్ రాసినట్లు ఉదయ్ చెప్పినట్లు సమాచారం. అయితే ప్రస్తుతం ఆ సూసైడ్ నోట్ తన వద్ద లేదని, అది ఎక్కడ ఉందో కూడా తెలియదని ఆయన పోలీసులకు చెప్పినట్లు తెలుస్తోంది. అయితే నోట్‌లో తాను ప్రస్తావించిన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను ఐఫోన్‌లో భద్రపరిచినట్లు ఉదయ్ చెప్పినట్లు సమాచారం. దీంతో ఆ ఫోన్ కోసం మిగతా 2లో..

కొండా సురేఖపై వేటుకు అసలు కారణాలు ఇవేనా?

- సుస్మిత వ్యాఖ్యలే కీలకమా..
- కొండా కుటుంబం వ్యవహారశైలిపై అసంతృప్తి ఉందా?
- సుస్మిత వ్యాఖ్యలతో ముదిరిన కాంగ్రెస్ అంతర్గత వివాదం
- పరకాల టికెట్ అంశమే తాజా రచ్చకు కేంద్రబిందువు
- సీఎం రేవంత్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు
- కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన క్రమశిక్షణ కమిటీ
- కుమార్తె వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదన్న సురేఖ వివరణ
- వివరణపై క్రమశిక్షణ కమిటీ సంతృప్తి చెందలేదన్న ప్రచారం
- సొంత ప్రభుత్వంపైనే విమర్శలు చేయడంపై కాంగ్రెస్‌లో ఆగ్రహం
- పలువురు ఎమ్మెల్యేలు, నేతలు కొండా కుటుంబాన్ని తప్పుబట్టిన వైనం
- హైకమాండ్‌తో సీఎం రేవంత్ వరుస చర్చల తర్వాత కీలక నిర్ణయం



2

మోదీని అడిగే దమ్ముందా?..

తెలంగాణ బీజేపీ నేతలకు పొన్నం సవాల్

- మోదీని కలిసి తెలంగాణ హక్కులు అడగాలని సూచన
- కేంద్ర నిధులు, ప్రాజెక్టులపై ప్రశ్నించాలని డిమాండ్
- తెలంగాణకు నిధుల విషయంలో అన్యాయం జరుగుతోందని ఆరోపణ
- మెట్రో, నవోదయ, కేంద్రీయ పాఠశాలల అంశాలు ప్రస్తావన
- ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలని డిమాండ్

హైదరాబాద్, (డిడి9 వార్త):

తెలంగాణలో బీజేపీ నేతలు తమ పార్టీలోని అంతర్గత విభేదాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే హైదరాబాద్‌లో కూర్చొని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం కాకుండా మిగతా 2లో..

మోదీని అడిగే దమ్ముందా?..

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీకి వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీని నిలదీయాలని సవాల్ చేశారు.
తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అనుమతులపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని పొన్నం ప్రశ్నించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత తెలంగాణ బీజేపీ నేతలపై ఉందన్నారు. తెలంగాణ ప్రజల కోసం పోరాడే దమ్ము చూపించాలని సూచించారు.
బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు మంజూరవుతున్న తీరును తెలంగాణ విషయంలో ఎందుకు అమలు చేయడం లేదో ఆ పార్టీ నేతలు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తేనే రాజకీయ ఉనికి కాపాడుకోవచ్చని భావించడం సరికాదన్నారు. ప్రతిపక్షం గా నిర్మాణాత్మకంగా వ్యవహరించి రాష్ట్ర హక్కుల కోసం కేంద్రాన్ని ప్రశ్నించాలని సూచించారు.
గతంలో పదేళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక బకాయిలు పెట్టినప్పుడు బీజేపీ నేతలు ఎందుకు ప్రశ్నించలేదని పొన్నం నిలదీశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తూ పాత బకాయిలను కూడా పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తోందన్నారు.
తెలంగాణకు సంబంధించిన అనేక హామీలు, నిధులు, ప్రాజెక్టులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని మంత్రి ఆరోపించారు. రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన పన్నుల వాటా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాన్ని డిమాండ్ చేస్తోందన్నారు. తెలంగాణకు పెండింగ్‌లో ఉన్న మెట్రో రైల్, నవోదయ విద్యాలయాలు, కేంద్ర పాఠశాలలు, రీజినల్ రింగ్ రోడ్ తదితర ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ బీజేపీ నేతలు ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీని కలిసి నిధులు, ప్రాజెక్టులపై స్పష్టమైన హామీ తీసుకురావాలని పొన్నం ప్రభాకర్ సూచించారు.

చిన్నారెడ్డిపై వేటు.. మేఘారెడ్డి ఆరోపణలే కారణమా?

- వనపర్తి ఎమ్మెల్యేపై చిన్నారెడ్డి తీవ్ర ఆరోపణలు
- డబ్బులు ఇచ్చి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నారని వ్యాఖ్య
- కాంగ్రెస్ అధిష్ఠానంపైనా చిన్నారెడ్డి విమర్శలు
- తన పనులకు మేఘారెడ్డి అడ్డుపడుతున్నారని ఆరోపణ
- కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపాటు
- ఓపిక నశిస్తే జీవన్‌రెడ్డిలా తిరగబడతానని హెచ్చరిక
- చిన్నారెడ్డి వ్యాఖ్యలపై మేఘారెడ్డి తీవ్ర అభ్యంతరం
- ఎవరికి డబ్బులు ఇచ్చారో నిరూపించాలని ఎమ్మెల్యే సవాల్
- క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేసిన మేఘారెడ్డి
- చివరకు ప్రణాళికా సంఘం పదవి నుంచి చిన్నారెడ్డి ఔట్

హైదరాబాద్, (డిడి9 వార్త):


తెలంగాణ కాంగ్రెస్‌లో వనపర్తి పంచాయితీ చివరకు చిన్నారెడ్డి పదవికి ఎసరు పెట్టింది. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా ఉన్న జి. చిన్నారెడ్డిని ఆ పదవి నుంచి తొలగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆయన స్థానంలో గద్వాల విజయలక్ష్మిని నియమించింది. చిన్నారెడ్డి ఇటీవల వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిపై, కాంగ్రెస్ అధిష్ఠానంపై చేసిన తీవ్ర వ్యాఖ్యల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.
ఆగస్టు 16న వనపర్తి జిల్లా గోపాల్‌పేటలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం ప్రారంభోత్సవానికి హాజరైన చిన్నారెడ్డి.. మేఘారెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. డబ్బులు ఇచ్చి మేఘారెడ్డి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నారని ఆరోపించారు. తనకు టికెట్ ఇవ్వకుండా డబ్బులకు ఆశపడి అధిష్ఠానం వ్యవహరించిందని వ్యాఖ్యానించారు.
మేఘారెడ్డి తన పనులకు అడ్డుపడుతున్నారని, తన అనుచరులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని చిన్నారెడ్డి ఆరోపించారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తన ఓపిక నశించి మరో జీవన్‌రెడ్డిలా తిరగబడతానని హెచ్చరించారు.
ఈ వ్యాఖ్యలపై మేఘారెడ్డి తీవ్రంగా స్పందించారు. తాను డబ్బులు ఇచ్చి టికెట్ తెచ్చుకున్నానన్న ఆరోపణలను ఖండించారు. తాను ఎవరికి డబ్బులు ఇచ్చానో చిన్నారెడ్డి నిరూపించాలని సవాల్ చేశారు. చిన్నారెడ్డి పార్టీపై, ముఖ్యమంత్రిపై విమర్శలు చేయడం సరికాదని అన్నారు.
అంతేకాక చిన్నారెడ్డిపై చర్యలు తీసుకోవాలని మేఘారెడ్డి టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు. అనంతరం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి కూడా ఫిర్యాదు చేశారు. చిన్నారెడ్డికి క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు జారీ చేసి ఆయన వివరణను పరిశీలించింది.
చిన్నారెడ్డి మాత్రం కాంగ్రెస్ పార్టీపై తనకు ఎలాంటి వ్యతిరేకత లేదని, పార్టీలోని కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయాన్ని మాత్రమే ప్రస్తావించానని వివరణ ఇచ్చారు. అయినప్పటికీ వివాదం సద్దుమణగలేదు. చివరకు చిన్నారెడ్డిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తొలగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.
వనపర్తి కాంగ్రెస్‌లో చాలాకాలంగా కొనసాగుతున్న చిన్నారెడ్డి-మేఘారెడ్డి విభేదాలు బహిరంగ ఆరోపణల స్థాయికి చేరడం.. పార్టీ క్రమశిక్షణ కమిటీ జోక్యం చేసుకోవడం.. చివరకు చిన్నారెడ్డి పదవి కోల్పోవడంతో ఈ ఎపిసోడ్ కీలక మలుపు తిరిగింది.

ప్రైవేటు పాఠశాలల్లో 25% ఉచిత ప్రవేశాలకు కసరత్తు

- మార్గదర్శకాలు సవరించనున్న ప్రభుత్వం
- రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటుకు సన్నాహాలు
- విద్యా హక్కు చట్టం ప్రకారం ఉచిత ప్రవేశాలు
- నిరుపేద విద్యార్థులకు 25 శాతం సీట్లు
- బడుగు బలహీన వర్గాల పిల్లలకు అవకాశం
- సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం
- బాలల హక్కుల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా సవరణ
- పకడ్బందీ అమలుకు నిబంధనల్లో మార్పులు
- 16 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు
- పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు బాధ్యత
- ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్య కార్యదర్శి శ్యామలరావు

హైదరాబాద్, (డిడి9 వార్త):

ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత ప్రవేశాల మార్గదర్శకాలను సవరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ సమీమ్ అన్సారియాను చైర్‌పర్సన్‌గా 16 మంది సభ్యులతో రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావు ఉత్తర్వులు జారీ చేశారు. విద్యా హక్కు చట్టం 2009లోని సెక్షన్ 12(1)(సి) ప్రకారం రాష్ట్రంలోని ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో నిరుపేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన ప్రస్తుత మార్గదర్శకాలను సవరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.
ఈ ఏడాది జనవరి 13న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు, జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా ప్రస్తుత నిబంధనల్లో మార్పులు చేయనున్నారు. ఉచిత ప్రవేశాల ప్రక్రియను మరింత పకడ్బందీగా అమలు చేసేలా కొత్త మార్గదర్శకాలను రూపొందించేందుకు కమిటీ పనిచేయనుంది.
పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ సమీమ్ అన్సారియా ఈ కమిటీకి చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. సంబంధిత విభాగాలకు చెందిన అధికారులు, నిపుణులతో కూడిన కమిటీ ప్రస్తుత నిబంధనలను పరిశీలించి అవసరమైన సవరణలను ప్రతిపాదించనుంది.



కొండా సురేఖ క్యాబినెట్ బర్తరఫ్?

మొదటిపేజీ తరువాయి

సుస్మిత చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో తీవ్ర చర్చకు దారితీశాయి. సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని కించపరిచేలా ఆమె వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో వివరణ ఇవ్వాలంటూ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.
దీనికిసురేఖతనవివరణనుపంపారు.తనకుమార్తె చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతమైనవని, వాటితో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆమె స్పష్టం చేశారు. కుమార్తెవ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దని కోరారు. ఇదే సమయంలో వనపర్తి వ్యవహారంలో ఎమ్మెల్యే మేఘారెడ్డిపై మాజీ మంత్రి చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా వివాదానికి కారణమయ్యాయి. ఆయనకు కూడా క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. సురేఖ, చిన్నారెడ్డి ఇచ్చిన వివరణలను పీసీసీ అధిష్ఠానానికి పంపింది.
గత రెండు రోజులుగా సురేఖ, చిన్నారెడ్డి వ్యవహారంపై సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ముఖ్యనేతలు అధిష్ఠానంతో చర్చలు జరిపినట్లు సమాచారం. 2023 డిసెంబరులో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న కొండా సురేఖ వ్యవహారం గతంలోనూ వివాదాలకు దారితీసింది. అయితే తాజా పరిణామంలో ఆమెపై చర్య తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి పట్టుబట్టినట్లు తెలుస్తోంది. పీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి కూడా చర్యకు అనుకూలంగా ఉండటంతోపాటు, పీసీసీ క్రమశిక్షణ కమిటీ సైతం చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసిన నేపథ్యంలో అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

కొండా సురేఖపై వేటుకు అసలు కారణాలు ఇవేనా?

- సుస్మిత వ్యాఖ్యలే కీలకమా.. కొండా కుటుంబం వ్యవహారశైలిపై అసంతృప్తి ఉందా?
- సుస్మిత వ్యాఖ్యలతో ముదిరిన కాంగ్రెస్ అంతర్గత వివాదం
- పరకాల టికెట్ అంశమే తాజా రచ్చకు కేంద్రబిందువు
- సీఎం రేవంత్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు
- కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన క్రమశిక్షణ కమిటీ
- కుమార్తె వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదన్న సురేఖ వివరణ
- వివరణపై క్రమశిక్షణ కమిటీ సంతృప్తి చెందలేదన్న ప్రచారం
- సొంత ప్రభుత్వంపైనే విమర్శలు చేయడంపై కాంగ్రెస్‌లో ఆగ్రహం
- పలువురు ఎమ్మెల్యేలు, నేతలు కొండా కుటుంబాన్ని తప్పుబట్టిన వైనం
- హైకమాండ్‌తో సీఎం రేవంత్ వరుస చర్చల తర్వాత కీలక నిర్ణయం
- రాజీనామాకు నిరాకరించడంతో బర్తరఫ్‌కు రంగం సిద్ధం

హైదరాబాద్, (డిడి9 వార్త):

కాంగ్రెస్‌లో కొండా సురేఖ వ్యవహారం చివరకు ఆమె మంత్రి పదవికే ఎసరు పెట్టింది. సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించాలని సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్‌కు లేఖ పంపడంతో ఈ వ్యవహారం కీలక మలుపు తిరిగింది. తాజా పరిణామాలను పరిశీలిస్తే.. కేవలం ఆమె కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలే బర్తరఫ్‌కు కారణమా? లేక కొండా కుటుంబం వ్యవహారశైలిపై చాలా కాలంగా పార్టీలో ఉన్న అసంతృప్తి కూడా నిర్ణయంలో కీలక పాత్ర పోషించిందా? అనే చర్చ జరుగుతోంది.

పరకాల టికెట్ నుంచి మొదలైన వివాదం

తాజా వివాదానికి ప్రధాన కారణం పరకాల నియోజకవర్గం టికెట్ అంశం. అక్కడి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికే భవిష్యత్తులోనూ టికెట్ ఇవ్వాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కొండా సురేఖ కుమార్తె సుస్మిత అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆమె సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్‌లో దుమారం రేపింది.
సుస్మిత వ్యాఖ్యలు వ్యక్తిగతమైనవేనని, వాటికి తనను బాధ్యురాలిని చేయడం సరికాదని కొండా సురేఖ పార్టీకి వివరణ ఇచ్చారు. అయినప్పటికీ ఈ వ్యవహారం అక్కడితో ఆగలేదు. టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ సైతం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం.

సొంత ప్రభుత్వంపైనే విమర్శలు

కొండా కుటుంబం నుంచి వరుసగా వస్తున్న విమర్శలు కాంగ్రెస్‌లోని పలువురు నేతలకు అసహనం కలిగించినట్లు తెలుస్తోంది. సొంత ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై బహిరంగంగా విమర్శలు రావడం పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని పలువురు ఎమ్మెల్యేలు, నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. కొండా కుటుంబం వ్యవహారశైలిపై చాలాకాలంగా పార్టీలో అసంతృప్తి ఉందనే వాదన కూడా తెరపైకి వచ్చింది.
ఈ నేపథ్యంలోనే సురేఖపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నాయకత్వం హైకమాండ్‌కు నివేదించినట్లు సమాచారం. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సహా పలువురు నేతల అభిప్రాయాలను అధిష్ఠానం పరిగణనలోకి తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి.

రాజీనామాకు నిరాకరణ..

బర్తరఫ్‌కు దారితీసిన పరిస్థితి

చివరికి సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించాలని అధిష్ఠానం నిర్ణయించినట్లు తాజా నివేదికలు చెబుతున్నాయి. ఆమె స్వచ్ఛందంగా రాజీనామా చేసేందుకు నిరాకరించడంతో సీఎం రేవంత్‌రెడ్డి బర్తరఫ్ సిఫార్సుతో గవర్నర్‌కు లేఖ పంపారు.
అయితే సురేఖ మాత్రం తనపై వచ్చిన ఆరోపణలను అంగీకరించడం లేదు. తన వివరణ తీసుకోకుండానే నిర్ణయం తీసుకున్నారని, తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను ఎలా బాధ్యురాలిని చేస్తారని ప్రశ్నించారు. తనపై కక్షసాధింపు చర్యలు జరిగాయని ఆమె ఆరోపించారు.
అందుకే సురేఖ బర్తరఫ్‌ను ఒక్క సంఘటనకు పరిమితం చేయడం కంటే.. సుస్మిత వ్యాఖ్యలు తక్షణ ట్రిగ్గర్‌గా, కొండా కుటుంబం-కాంగ్రెస్ నాయకత్వం మధ్య చాలాకాలంగా పేరుకుపోయిన విభేదాలు నేపథ్యంగా ఉన్నాయని రాజకీయ పరిణామాలు సూచి

లక్ష్మణ రేఖ దాటితే ఎంతటి వారిపైనా చర్యలు

మొదటిపేజీ తరువాయి



మల్లు రవి స్పష్టం చేశారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై తీసుకున్న చర్యలే ఇందుకు ఉదాహరణ అని చెప్పారు. పార్టీ లైన్ దాటినందుకే వారిని పదవుల నుంచి తొలగించినట్లు తెలిపారు.
కొండా సురేఖ, చిన్నారెడ్డిపై వచ్చిన ఆరోపణలపై క్రమశిక్షణ కమిటీ నివేదిక రూపొందించి కాంగ్రెస్ అధిష్ఠానానికి అందజేసిందని మల్లు రవి తెలిపారు. ఇద్దరి వ్యాఖ్యలను పరిశీలించి సీరియస్ యాక్షన్ తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ కేడర్‌కు స్పష్టమైన సందేశం వెళ్లేలా చర్యలు ఉండాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో నిర్ణయం ఆలస్యం కావడానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ విదేశాల్లో ఉండటమే కారణమని మల్లు రవి తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రెండుసార్లు కలిసే అవకాశం ఇచ్చారని, ఆ సమయంలో కొండా సురేఖ తన వాదనను అధిష్ఠానం ముందు వినిపించారని చెప్పారు. వారిద్దరి మధ్య ఏం చర్చలు జరిగాయో తనకు తెలియదన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ చేసి చర్యలు తీసుకునే వ్యక్తి అయితే నేరుగా చర్యలు తీసుకునేవారని మల్లు రవి అన్నారు. కాంగ్రెస్‌లో అలాంటి విధానం ఉండదని చెప్పారు. మంత్రి పదవి నుంచి తొలగించిన తర్వాత కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. పార్టీలో ఏమైనా సమస్యలు ఉంటే కూర్చుని మాట్లాడుకోవాలని సూచించారు.
ముఖ్యమంత్రిపై తన కుమార్తె చేసిన వ్యాఖ్యలను కొండా సురేఖ ఖండించలేదని మల్లు రవి విమర్శించారు. సురేఖపై తనకు ఫిర్యాదులు అందాయని, కోమటిరెడ్డి సోదరులపై ఫిర్యాదులు వచ్చినా వారిపైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సురేఖ, మురళీ, చిన్నారెడ్డిపై వ్యక్తిగతంగా తనకు వ్యతిరేకత లేదని, సురేఖ చేసిన తప్పుల ఆధారంగానే చర్యలు తీసుకున్నామని చెప్పారు.కులాల ఆధారంగా పార్టీలో చర్యలు ఉండవని మల్లు రవి స్పష్టం చేశారు. తనపై కుట్ర జరిగిందని కొండా సురేఖ భావిస్తే తానేమీ చేయలేనన్నారు. సీఎంపై ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే వాటిని ఖండించాల్సిన బాధ్యత కేబినెట్ మంత్రిపై ఉంటుందని చెప్పారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలు తప్పని ఖర్గే వద్ద కూడా సురేఖ చెప్పలేదని పేర్కొన్నారు.
పార్టీకి వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడితే జిల్లా అధ్యక్షుడు, పీసీసీ అధ్యక్షుడి నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని మల్లు రవి తెలిపారు. రేవంత్‌రెడ్డి టికెట్ల ప్రకటన, సీఎంగా తానే కొనసాగుతానని చేసిన వ్యాఖ్యలు పార్టీ నేతలు, కార్యకర్తలను ఉత్సాహపరిచేందుకేనని చెప్పారు. వాటిని సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. సీఎంగా ఎవరుండాలి, టికెట్ ఎవరికి ఇవ్వాలనే అంశాలపై తుది నిర్ణయం కాంగ్రెస్ హైకమాండ్‌దేనని స్పష్టం చేశారు. కొండా సురేఖను మంత్రిగా తొలగించినప్పటికీ ఆమె కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగాలని తాము కోరుకుంటున్నామని మల్లు రవి తెలిపారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవన్న విషయాన్ని తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

కొండా సురేఖ బర్తరఫ్ ఆమె స్వయంకృతాపరాధం

- సురేఖకు పార్టీ, ప్రభుత్వం ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్న శ్రీనివాస్
- అవకాశాలను ఆమె సద్వినియోగం చేసుకోలేదని వ్యాఖ్య
- కుటుంబ సభ్యులను అదుపులో ఉంచుకోవడంలో విఫలమయ్యారని ఆరోపణ

హైదరాబాద్, (డిడి9 వార్త):



మంత్రి పదవి నుంచి కొండా సురేఖను తొలగించడం పూర్తిగా ఆమె స్వయంకృతాపరాధమేనని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. పార్టీ, ప్రభుత్వం సురేఖకు ఎన్నో అవకాశాలు ఇచ్చినప్పటికీ, వాటిని ఆమె సద్వినియోగం చేసుకోలేకపోయారని విమర్శించారు. సొంత కుటుంబ సభ్యులను అదుపులో ఉంచుకోవడంలో సురేఖ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ, ఆమె కుటుంబ సభ్యులు పదేపదే తీవ్రస్థాయిలో బహిరంగ విమర్శలు చేస్తూ పార్టీకి, ప్రభుత్వానికి నష్టం కలిగించేలా వ్యవహరించారని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సమయంలోనూ వారిని వారించకపోవడం సురేఖ వైఫల్యానికి నిదర్శనమన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌లతో కూడిన కాంగ్రెస్ అగ్రనాయకత్వం పరిస్థితిని సమగ్రంగా పరిశీలించిన తర్వాతే ఈ కఠిన నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. అధిష్ఠానాన్ని సీఎం బ్లాక్‌మెయిల్ చేశారంటూ సురేఖ చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేశారు.
అలాగే, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ పదవి నుంచి తప్పించబడిన సీనియర్ నేత జి. చిన్నారెడ్డి అంశాన్ని కూడా ఈ సందర్భంగా విప్ ప్రస్తావించారు. చిన్నారెడ్డి అంటే సీఎం రేవంత్ రెడ్డికి ఎంతో గౌరవమని, గతంలో ఆయన గెలుపు కోసం రేవంత్ రెడ్డి శ్రమించారని గుర్తుచేశారు. అయితే ఎంతటి సీనియర్ నాయకులైనా సరే... పార్టీని, ప్రభుత్వాన్ని బలహీనపరిచేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని పార్టీ అధిష్ఠానం తేల్చిచెప్పినందుకే ఈ కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చిందని ఆది శ్రీనివాస్ తెలిపారు.

దేశభక్తిలో మోదీ, అమిత్ షాలకు అసద్ తక్కువేమీ కాదు

మొదటిపేజీ తరువాయి

తప్ప మరెవరూ రాలేదన్నారు.
అసద్ చెప్పిన పనులకు వెంటనే అనుమతులు ఓల్డ్‌సిటీ అభివృద్ధి కోసం అసదుద్దీన్ ఏది సూచించినా వెంటనే పరిశీలించి మంజూరు చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌ను ఆదేశిస్తున్నట్లు రేవంత్ చెప్పారు. పాతబస్తీలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు నిర్మించి ఇవ్వడమే తమ లక్ష్యమన్నారు. పెద్దలు ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకుని పేదలకు ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు.

హిందూ, ముస్లింలు కలిసి ఉండాలి

ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చింది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వమేనని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. రాష్ట్రంలో హిందువులు, ముస్లింలు కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు.

'సీఎం రేవంత్‌రెడ్డి హైకమాండ్‌ను బ్లాక్‌మెయిల్ చేశారు'

మొదటిపేజీ తరువాయి

తీసుకోకుండానే బర్తరఫ్ నిర్ణయం తీసుకున్నారు'' అని వ్యాఖ్యానించారు.
తనను మంత్రి పదవి నుంచి తొలగించే ఉద్దేశం కాంగ్రెస్ హైకమాండ్‌కు లేదని, ఈ విషయం తనకు వంద శాతం తెలుసని సురేఖ పేర్కొన్నారు. అయితే సీఎం రేవంత్‌రెడ్డి హైకమాండ్‌ను బ్లాక్‌మెయిల్ చేశారని ఆరోపించారు. ''ఆమెను మంత్రి పదవి నుంచి తొలగిస్తారా? నన్ను రాజీనామా చేయమంటారా? అని సీఎం బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేశారు'' అని అన్నారు.
తనతో పాటు మాజీ ఓఎస్డీ సుమంత్‌పై కూడా కుట్ర జరిగిందని సురేఖ ఆరోపించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, సీఎం సోదరులు కొండల్‌రెడ్డి, తిరుపతి రెడ్డిలు తనపై కక్షగట్టారని ఆరోపించారు.
తనకు తెలియకుండానే మాజీ ఓఎస్డీ సుమంత్‌ను తప్పించారని ఆమె అన్నారు. పోలీసులపై ఒత్తిడి తీసుకొచ్చి సుమంత్ కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని కొండా సురేఖ ఆరోపించారు.

నేపాల్‌లో జల ప్రళయం.. బురదలో కూరుకుపోయిన పవర్ స్టేషన్

- నేపాల్‌లో వరదలకు జెహ్రే పవర్ సబ్ స్టేషన్ పూర్తిగా ధ్వంసం
- బురదలో కూరుకుపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, యంత్ర పరికరాలు
- వివిధ ప్రాజెక్టుల వద్ద 900 మంది కార్మికుల ఆచూకీ గల్లంతు
- సహాయక చర్యల్లో పాల్గొంటున్న భారత్, చైనా బృందాలు
- జల విద్యుత్‌పై ఆధారపడిన నేపాల్ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర దెబ్బ



నేపాల్, (డిడి9 వార్త):

నేపాల్‌ను భారీ వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. ఆగస్టు 26న సంభవించిన ఆకస్మిక వరదల ధాటికి ఆ దేశంలోని జల విద్యుత్ రంగం తీవ్రంగా దెబ్బతింది. చైనా సరిహద్దుకు సుమారు 84 కిలోమీటర్ల దూరంలో ఉన్న గల్చీ ప్రాంతంలోని 'జెహ్రే' పవర్ సబ్‌స్టేషన్ పూర్తిగా నీట మునిగి బురదలో కూరుకుపోయింది.
త్రిశూలి నదికి ఆనుకొని ఉన్న ఈ విద్యుత్ కేంద్రం మొత్తం బురదమయమైంది. ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర యంత్ర పరికరాలు ధ్వంసమై బురదలో కూరుకుపోయాయి. ప్రస్తుతం నేపాల్ సైనిక దళాల సహాయక చర్యల్లో నిమగ్నమై, బురదలో కూరుకుపోయిన యంత్రాలను వెలికితీసేందుకు శ్రమిస్తున్నాయి.
నదీ తీరం వెంబడి ధ్వంసమైన ట్రాన్స్‌ఫార్మర్లు, తెగిపడిన విద్యుత్ తీగలు వరద ఉద్ధృతికి నిదర్శనంగా కనిపిస్తున్నాయి. వరద సంభవించిన సమయంలో విధుల్లో ఉన్న రమేశ్ అనే ఎలక్ట్రీషియన్ ఆ భయానక పరిస్థితులను వివరించారు. "ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వస్తోందన్న హెచ్చరికలతో ప్రాణాలు కాపాడుకోవడానికి కొండపైకి పరుగులు తీశాం. చూస్తుండగానే నీటి మట్టం అకస్మాత్తుగా పెరిగి, సబ్‌స్టేషన్‌ను పూర్తిగా ముంచేసింది" అని ఆయన తెలిపారు. స్టేషన్ గోడలపై పైకప్పు వరకు కనిపిస్తున్న నీటి మరకలు వరద బీభత్సాన్ని చాటిచెబుతున్నాయి.
ఈ విపత్తు కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాలేదు. దేశవ్యాప్తంగా వివిధ జల విద్యుత్ ప్రాజెక్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సుమారు 900 మంది కార్మికులు, ఉద్యోగుల ఆచూకీ ఆగస్టు 26 నుంచి లభించడం లేదు. వీరిలో అధిక శాతం మంది సొరంగాల్లో చిక్కుకుపోయి ఉంటారని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కొనసాగు




జుక్కల్‌లో ఆహార భద్రతాధికారి తనిఖీలు

- నిబంధనలు పాటించని ఆహార వ్యాపార సంస్థలపై చర్యలు: ఆహార భద్రతాధికారి విక్రమ్

కామారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 3(డిడి9 వార్త):

కామారెడ్డి జిల్లా జుక్కల్ పట్టణంలో ఆహార భద్రతాధికారి విక్రమ్ ఆధ్వర్యంలో గురువారం కిరాణా, డిస్ట్రిబ్యూషన్ షాపులు, బేకరీలు, స్వీట్ షాపుల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆహార వ్యాపార సంస్థలు నిబంధనలు పాటించకపోవడం అధికారుల దృష్టికి వచ్చింది. తనిఖీల్లో కొన్ని సంస్థలు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేకుండానే కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. అలాగే పలు ప్యాకేజ్డ్ ఆహార ఉత్పత్తులపై తయారీ తేదీ, ఎఫ్ఎస్ఎస్ఏఐ నంబర్ తదితర తప్పనిసరి లేబుల్ వివరాలు లేకపోవడాన్ని అధికారులు గుర్తించారు. సంబంధిత వ్యాపారులకు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. బేకరీల్లో అపరిశుభ్ర వాతావరణం ఉన్నట్లు గుర్తించడంతో నిర్వాహకులకు మెరుగుదల నోటీసులు జారీ చేశారు. ఆహార పదార్థాల తయారీ, నిల్వ, విక్రయ సమయంలో పరిశుభ్రతా ప్రమాణాలు పాటించాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆహార భద్రతాధికారి విక్రమ్ మాట్లాడుతూ, ఆహార వ్యాపార సంస్థల నిర్వాహకులు తప్పనిసరిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ పొందాలని సూచించారు. ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలపై తయారీ తేదీ, గడువు తేదీ, ఎఫ్ఎస్ఎస్ఏఐ నంబర్ తదితర వివరాలు స్పష్టంగా ఉండేలా చూడాలని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యంగా జిల్లాలో ఆహార వ్యాపార సంస్థలపై తనిఖీలు కొనసాగుతున్నాయని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, రానున్న రోజుల్లో తనిఖీలను మరింత ముమ్మరం చేస్తామని విక్రమ్ స్పష్టం చేశారు. ఆహార వ్యాపారులు అధికారుల సూచనలు పాటిస్తూ పరిశుభ్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేసి, ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని ఆయన సూచించారు.





సరైన వసతులు లేక ఇంటి బాట పట్టిన ఆశ్రమ హై స్కూల్ విద్యార్థులు

అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం(డి డి 9 వార్త)సెప్టెంబర్ 3



తలమడుగు మండలం ఝరి పునాగూడ గ్రామంలో గల ఆశ్రమ హై స్కూల్ మరియు హాస్టల్లో సరైన వస్తువులు లేక ఇంటికి వెళ్ళిపోతున్నారు విద్యార్థులను కంటికి రెప్పలా చూసుకోవలసిన. వార్డెన్ సరైన సమయానికి భోజనం వసతులు కల్పించట్లేదని. మెనూ ప్రకారం భోజనం లేదు. నీళ్ల సౌకర్యం లేదు. ఉడకని అన్నం నీళ్ల పప్పు. మరుగుదొడ్లు సక్రమంగా లేవు. హాస్టల్ వార్డెన్ సరైన సమయానికి అందుబాటులో ఉండలేదు. రాత్రిపూట విద్యార్థులకు ఒకటికి రెంటికి బయటికి వెళ్లాలంటే. వాచ్మెన్ తో సహా ఎవరు కూడా అందుబాటులో ఉంటలేరని హాస్టల్ విద్యార్థులు ఆరోపించారు. ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు ఉద్దేశపూర్వకంగానే ఆదివాసి గిరిజన పిల్లలపై వివక్ష చూపుతున్నారు విధులు సక్రమంగా నిర్వహించకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆశ్రమ హై స్కూల్ ఉపాధ్యాయురాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తుడుం దెబ్బ నాయకులు జ్ఞానేశ్వర్ ఆరోపించారు ఇష్టానుసారంగా విద్యలకు హాజరవుతూ. పిల్లలకు సరైన పాఠాలు బోధించడం లేదు 200 వందల మంది విద్యార్థులలో కనీసం సగం మంది విద్యార్థులు కూడా. హాస్టల్లో ఉండకుండా ఇంటి బాట పట్టారని. లంబాడ ఉపాధ్యాయుల వల్ల గిరిజన ఆదివాసి పిల్లల భవిష్యత్తు అందాకారమయ్యే ప్రమాదం ఉందనివారు ఆరోపించారు నాయకులకు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వారి తీరు మారడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి. సరైన వధతులు కల్పించక పోతే. తుడుం దెబ్బ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు



అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు

- స్మార్ట్ రేషన్ కార్డులతో పారదర్శకంగా రేషన్ పంపిణీ
- కాంశేట్‌పల్లిలో లబ్ధిదారులకు కార్డుల పంపిణీ

కామారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 3(డిడి9 వార్త):



అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి సూచించారు. కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం కాంశేట్‌పల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు తన చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీలో మరింత పారదర్శకత, సమర్థత పెరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సువర్ణ, నసురుల్లాబాద్ మండల నాయకులు మాజీ ఎంపీపీ పాల్తా విట్టల్, పెర్క శ్రీనివాస్, అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.







విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే నా లక్ష్యం

- నాణ్యమైన విద్యతో ఉన్నత శిఖరాలకు చేరాలి: పోచారం శ్రీనివాసరెడ్డి

కామారెడ్డి జిల్లా బ్యూరో, (డిడి9 వార్త):



విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే తన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. బాన్సువాడ పట్టణంలోని శ్రీరామ్ నారాయణ కేడియా ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోచారం శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. కళాశాల యాజమాన్యం ఆయనకు ఘన స్వాగతం పలికింది. అనంతరం పోచారం సరస్వతి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు ఆయన ఫ్రెషర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితంలో అత్యంత కీలకమైన దశ అని పేర్కొన్నారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. విద్యతో పాటు వివిధ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త విషయాలను నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో సమాజానికి, దేశానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్, కళాశాల కమిటీ సభ్యులు, బాన్సువాడ పట్టణ, గ్రామీణ మండల నాయకులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.













రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- రూ. 15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఆదిలాబాద్ జిల్లా : ఇచ్చోడ మండలం : (డిడి9 వార్త న్యూస్)

ఇచ్చోడ మండల కేంద్రంలో పలు కాలనీల్లో రూ. 15 లక్షలతో వేయనున్న సీసీ రోడ్లకు గురువారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయి భూమిపూజ చేశారు. అనంతరం శిశుమందిర్ పాఠశాల విద్యార్థులను సరదాగా పలకరించారు. పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శిశుమందిర్ ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు





రైతు

- **రైతు ద్రోహి రేవంత్ రెడ్డి.**
- **బసంత్‌నగర్ రైతు సదస్సులో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల హరీష్ రెడ్డి ధ్వజం.**

డిడి9వార్త / రామగుండం సెప్టెంబర్ 4:



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల్లో హామీలు అమలు చేయలేదని నిరసిస్తూ చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజు పాలకుర్తి మండలం బసంత్‌నగర్ జీఎం గార్డెన్‌లో "వ్యవసాయ విధ్వంసం-22ఏ" అంశంపై రైతు సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. "రైతు బాంధవుడు కేసీఆర్.. రైతు ద్రోహి రేవంత్ రెడ్డి" అని విమర్శించారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్‌తో పాటు సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రైతులకు అండగా నిలిచారని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు హామీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, రైతుబీమాపై నిర్లక్ష్యం వహించిందని, యూరియా-డీఏపీ కోసం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. యూరియా బస్తా ₹270కు రావాల్సి ఉండగా బ్లాక్‌లో ₹500 వరకు కొనాల్సిన పరిస్థితి వచ్చిందని, వరి కొనుగోళ్లలో కోతలు విధిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ పాలనలో నీళ్లు, కరెంటు, రైతుబంధు, సకాలంలో ఎరువులతో పాటు భూముల విలువ కూడా పెరిగిందని, ప్రస్తుతం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని హరీష్ రెడ్డి అన్నారు. రైతు కన్నీళ్లతో నడిచే ప్రభుత్వం

దేవనగర్ గ్రామంలో బిజెపిలోకి పలువురి చేరిక

ములుగు, సెప్టెంబర్ 3, డిడి9 వార్త :



భారతీయ జనతా పార్టీ మల్లంపల్లి మండల అధ్యక్షులు బైకాని మహేందర్ యాదవ్ గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులుగూడెల్లి కొమురెల్లి ఆధ్వర్యం లో దేవ నగర్ గ్రామం నుండి పదిమంది యువకులు భారతీయ జనతా పార్టీలోకి చేరడం జరిగింది. వారికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం మరియు మల్లంపల్లి మండల ఇంచార్జి కృష్ణాకర్ రావ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అలాగే మండల సమావేశం నిర్వహించడం జరిగింది సిరికొండ బలరాం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా వెయ్యి రోజుల ప్రజాపాలన తో రాష్ట్ర బడ్జెట్ను స్కామ్ చేస్తున్నారు. అలాగే మహిళలకు 2500 వృద్ధులకు బీడీ కార్మికులకు నెలకు 4000 దివ్యాంగుల పెన్షన్ నెలకి 6000 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ఆడబిడ్డ పెళ్లిళ్లకు తులం బంగారం విద్యార్థులకు స్కూటీ నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ భృతి 22 నెలలు 88,000బాకీ రైతు భరోసా మరియు రుణమాఫీ విద్య భరోసా కార్డు ఆటో కార్మికులకు సంవత్సరానికి 12000 ఫీజు రియంబర్స్మెంట్ కాలేజీ విద్యార్థులకు ఫీజు బకాయిలు రైతు కూలీలు ఉపాధి హామీ సంవత్సరానికి 12000 ఈ అమీలు అమలు చేయకుండా రాష్ట్ర మంత్రులు పాలన చేయకుండా స్కామిల మీద పడి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని మండి పడ్డారు అలాగే పార్టీలో చేరిన వారు బొమ్మర వేణి అజయ్ గారిని ఏకగ్రీవంగా గ్రామ బూతు కమిటీ అధ్యక్షునిగా నియమించడం జరిగింది బూతు ఉపాధ్యక్షులుగా రాచర్ల వరుణ్ గారిని నియమించడం జరిగింది . అలాగే ముక్కామల రంజిత్ గారిని ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది పార్టీ లో చేరినవారు గాదర వేన రజనీకాంత్ ఉప్పు చారి దండిగా శ్రీధర్ గూడెల్లి హరీష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్ గారు జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజకుమార్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు దండిగా వెంకన్న

మండల ఉపాధ్యక్షులు మచ్చిక రవి గౌడ్ బండి బాబు జనరల్ సెక్రెటరీ ఎండిగా రాజు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మామిడి శెట్టి రాజేందర్ సీనియర్ నాయకులు బొమ్మరాతి సారన్న కాగితేజు చంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



నిడిగొండలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

జనగామ సెప్టెంబర్3(డిడి 9వార్త)బ్యూరో

నిడిగొండ లో సెయింట్ పీటర్స్ ఫౌండేషన్ హై స్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీ కృష్ణుడు, రాధ వేషధారణలో ఆకట్టుకున్నారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, సంప్రదాయ వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పిన్నింటి ఉపేందర్, ప్రిన్సిపాల్ అపరంజిని, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గిరిజన మ్యూజియం అద్భుతం

- **ములుగు జిల్లా గిరిజన గురుకుల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్**

భద్రాచలం టౌన్, సెప్టెంబరు 3 (డిడి9 వార్త)

ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియం గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి పరిచయం చేస్తోందని ములుగు జిల్లా గిరిజన గురుకుల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. రమాదేవి అన్నారు. గురువారం కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు మ్యూజియాన్ని సందర్శించి గిరిజన కళాఖండాలను తిలకించారు. గిరిజనుల పురాతన జీవన విధానం, ఆచారాలు, వేషధారణ, భాష, సంప్రదాయ వస్తువులు, పనిముట్లను ప్రదర్శించడం ద్వారా విద్యార్థుల్లో గిరిజన సంస్కృతిపై అవగాహన పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు. కళాఖండాల చరిత్రను తెలుగులో వివరించడం అభినందనీయమన్నారు. పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక సందర్శన అవకాశాలు కల్పించాలని సూచించారు. కోయ భాషను నేర్చుకుంటూ గిరిజన సంస్కృతి పరిరక్షణకు కృషి చేస్తున్న ఐటీడీఏ పీవో బి. రాహుల్ కు కళాశాల తరపున ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు పి. దుర్గా భవాని సౌజన్య, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



సీఐ జి. వేణును అభినందించిన ఎస్ఐ దుదిమెట్ల నరేష్

జనగామ సెప్టెంబర్ 3(డిడి 9 వార్త)

బ్యూరో రఘునాథపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జి. వేణును ఎస్ఐ దుదిమెట్ల నరేష్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సీఐగా బాధ్యతలు చేపట్టిన అనంతరం సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.



ఏజెన్సీ ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు

- **ఐటీడీఏ పీవో బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ**

భద్రాచలం టౌన్, సెప్టెంబరు 3 (డిడి9 వార్త)

ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ గిరిజన కుటుంబాలు, విద్యార్థులు, అధికారులు, సిబ్బందికి శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటీడీఏ పీవో బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకృష్ణ జన్మాష్టమిని ఏజెన్సీ గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. చిన్నారులను శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలంకరించి, ఉట్టి కొట్టి వేడుకలు నిర్వహించడం పండుగ ప్రత్యేకతగా తెలిపారు. శ్రీకృష్ణుడి ఆదర్శాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆకాంక్షించారు



దామరంచలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- ***ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్.. రూ.5,510 నగదు, 6 మొబైళ్లు స్వాధీనం***

బాన్సువాడ, సెప్టెంబర్ 3(డిడి9 వార్త):



కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం దామరంచ గ్రామంలో పేకాట స్థావరంపై ఆడుతున్న ఆరుగురిని పోలీసులు పట్టుకున్నట్లు బీర్కూర్ ఎస్సై వీకే రాములు తెలిపారు. పేకాటరాయుళ్ల వద్ద నుంచి రూ.5,510 నగదు, ఆరు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెల్లడించారు.పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటా

జిల్లాలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం: కలెక్టర్ భవేష్ మిశ్రా

నిజామాబాద్ జిల్లా,
సెప్టెంబర్ 03(డిడి9 వార్త) :



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 5, 6, 12, 13 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తెలిపారు. మొదటి విడతగా ఈ నెల 5, 6 తేదీల్లో, రెండో విడతగా 12, 13 తేదీల్లో అన్ని నియోజక వర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈ ప్రత్యేక క్యాంపెయిన్ రోజుల్లో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సంబంధిత బూత్ లెవల్ అధికారితో పాటు బూత్ లెవల్ ఏజెంట్లు అందుబాటులో ఉంటారని, ఓటర్ల పరిశీలన కోసం ముసాయిదా ఓటరు జాబితాను సిద్ధంగా ఉంచుతారని కలెక్టర్ వివరించారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేవారు ఫారం6 ద్వారా, పేర్ల తొలగింపు లేదా అభ్యంతరాల కోసం ఫారం7 ద్వారా, అలాగే వివరాల సవరణలు మరియు చిరునామా మార్పుల కోసం ఫారం8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన పౌరులందరూ

బోధన్‌లో ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

- ***నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య***

నిజామాబాద్ జిల్లా
సెప్టెంబర్ 03(డిడి9 వార్త):

గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన, సోదరభావంతో కూడిన శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య పిలుపునిచ్చారు. గురువారం బోధన్‌లోని లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకుంటూ మత సామరస్యాన్ని కాపాడాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు ముందస్తుగా పోలీసుల అనుమతులు తీసుకోవడంతో పాటు పాటించాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లు, అగ్ని ప్రమాదాలు జరగకుండా భద్రతా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతులకే ప్రాధాన్యత ఇవ్వాలని, ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులకు బదులు స్టీల్ పాత్రలనే వాడాలన్నారు. డీజేలు, సౌండ్ సిస్టమ్‌ల వినియోగంలో శబ్ద పరిమితులు, సమయ వేళలు తప్పని సరిగా పాటించాలన్నారు. నిమజ్జన ఊరేగింపులో రెచ్చగొట్టే నినాదాలు చేయవద్దని, సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, ఎస్హెచ్ఓ వెంకటనారాయణ, సీఐలు విజయబాబు, కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇలియాస్, కౌన్సిలర్లు, సర్పంచులు, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం పాల నిర్వాహ



చెక్ బౌన్స్ కేసుల్లో నిందితుడికి శిక్ష ఖరారు

- **మూడు కేసుల్లో ఆరు నెలల చొప్పున శిక్ష**

భద్రాచలం టౌన్,
సెప్టెంబరు 3 (డిడి9 వార్త)

చెక్ బౌన్స్ కేసుల్లో నిందితుడికి భద్రాచలం ప్రధమశ్రేణి న్యాయస్థానం కోర్టు జైలు శిక్ష విధించింది. వివరాల ప్రకారం.. ఖమ్మంకు చెందిన కాంట్రాక్టర్ కిలారు శ్రీనివాసరావు 2019లో లక్ష్మీపురం గ్రామానికి చెందిన పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి వద్ద వివిధ దఫాల్లో రూ.22 లక్షలు అప్పుగా తీసుకున్నారు. అనంతరం అప్పు తిరిగి చెల్లించేందుకు మూడు చెక్కులు ఇవ్వగా అవి బ్యాంకులో బౌన్స్ అయ్యాయి. దీంతో వెంకటేశ్వరరెడ్డి భద్రాచలం జేఎఫ్‌సీఎం కోర్టును ఆశ్రయించారు. కేసులో వాదోపవాదాలు పూర్తికావడంతో జేఎఫ్‌సీఎం కోర్టు న్యాయమూర్తి శివనాయక్ గురువారం తీర్పు వెలువరించారు. మూడు కేసుల్లో నిందితుడికి ఒక్కో కేసులో ఆరు నెలల చొప్పున జైలు శిక్ష విధిస్తూ, చెక్కుల మొత్తాన్ని చెల్లించాలని ఆదేశించారు. ఫిర్యాదుదారు తరఫున ప్రముఖ న్యాయవాది ముత్యాల కిషోర్ వాదనలు వినిపించారు.

సేవా కార్యక్రమాలతో ఘనంగా పగడాల సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలు.

- **వృద్ధులకు పండ్లు,రొట్టెల పంపిణీ**
- **ఆరిఫా రోషిని వృద్ధాశ్రమానికి 50 కేజీల బియ్యం అందజేత.**

మణుగూరు. సెప్టెంబర్ 3 (డి డి 9వార్త)

బీఆర్ఎస్ పార్టీ పినపాక మండల అధ్యక్షుడు, యువనేత,మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రధాన అనుచరుడు పగడాల సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల యూత్ ప్రెసిడెంట్ గద్దల రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ వేడుకలను పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

ఇందులో భాగంగా ఆశ్వాపురంలో గల అరిఫా రోషిని వృద్ధాశ్రమం లోని వృద్ధులకు,50 కేజీల బియ్యం,పండ్లు మరియు రొట్టెలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల యూత్ ప్రెసిడెంట్ గద్దల రామకృష్ణమాట్లాడుతూ.. పగడాల సతీష్ రెడ్డి పార్టీ పట్ల ఎంతో అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు.

నిరంతరం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండే ప్రజా నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. పినపాక మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు,ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేస్తున్నారని అభినందించారు. సతీష్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ, భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో స్థానిక బీఆర్ఎస్ యువజన నాయకులు నజీరు సోను,పవన్,రమేష్,రామకృష్ణ,యూత్ సభ్యులు మరియు అరిఫా రోషిని వృద్ధాశ్రమం నిర్వహకులు షేక్ మీరాజ్ తదితరులు పాల్గొన్నారు.



హత్య కేసులో నలుగురికి జీవిత ఖైదు

- **సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయస్థానం సంచలన తీర్పు**
- **కీలకంగా మారిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మణ్ రాథోడ్ వాదనలు**
- **ఒక్కొక్కరికి రూ.10 వేల జరిమానా**

సూర్యాపేట, సెప్టెంబర్ 3 (డిడి9 వార్త):

హత్య కేసులో నలుగురు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి.లక్ష్మి శారద గురువారం తీర్పు వెలువరించారు. ఐపీసీ సెక్షన్ 302, 34 కింద నిందితులు నేరానికి పాల్పడినట్లు నిర్ధారించిన న్యాయస్థానం, ఒక్కొక్కరికి జీవిత ఖైదుతో పాటు రూ.10 వేల చొప్పున జరిమానా విధించింది.

2023లో హత్య.. తాజాగా తీర్పు

నాగారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫణిగిరి గ్రామంలో 2023 జూలై 13న 55 ఏళ్ల కోమిరే అల్లయ్యపై కొందరు వ్యక్తులు దాడి చేశారు. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందడంతో, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నాగారం పోలీసులు తొలుత దాడి కేసు నమోదు చేసి అనంతరం హత్య కేసుగా మార్చారు.

కేసు దర్యాప్తులో భాగంగా ఫణిగిరి గ్రామానికి చెందిన బోనెపల్లి నవీన్ అలియాస్ చింతు, బోనెపల్లి నాగరాజు, వెల్పుల వెంకన్న, ఈమండ్ల అక్షయ్ కుమార్ అలియాస్లను నిందితులుగా గుర్తించి, బలమైన ఆధారాలు, సాక్ష్యాలతో కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు.

సాక్ష్యాలను పరిశీలించిన న్యాయస్థానం A1 నుంచి A4 వరకు నలుగురూ నేరానికి పాల్పడినట్లు నిర్ధారించి జీవిత ఖైదు విధించింది.


నేరస్థులు చట్టం నుంచి తప్పించుకోలేరు

తీర్పుపై సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ, ఐపీఎస్ మాట్లాడుతూ.. నేరం చేసినవారు చట్టం నుంచి తప్పించుకోలేరనడానికి ఈ తీర్పు నిదర్శనమని అన్నారు. నేరాలకు పాల్పడితే ఏనాటికైనా చట్టపరమైన కఠిన శిక్షలు తప్పవని పేర్కొన్నారు.

కేసుల దర్యాప్తులో నాణ్యతను పెంచుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని పటిష్టమైన ఆధారాలు, సాక్ష్యాలను పోలీసులు సేకరిస్తున్నారని తెలిపారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మణ్ రాథోడ్ కేసును సమర్థవంతంగా నిర్వహించారు. ఆయన వాదనలు, సమర్పించిన సాక్ష్యాల ఆధారంగా కేసు చివరకు నిందితులపై నేర నిర్ధారణతో ముగిసింది.

కోర్టు లైజన్ ఆఫీసర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్,కోర్టు డ్యూటీ ఆఫీసర్ కానిస్టేబుల్ యాదగిరి,అప్పటి నాగారం సీఐ శివశంకర్ కీలకంగా వ్యవహరించారు.

ప్రస్తుతం నాగారం ఎస్ఐ చిరంజీవి, సీఐ నాగేశ్వరరావు, సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్ కోర్టుతో సమన్వయం చేస్తూ కేసు పురోగతికి సహకరించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.







భద్రాద్రి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా సమీక్షా సమావేశం..

- **రెవెన్యూ అంశాలు,ఇందిరమ్మ ఇళ్లు, సర్వే-రీ సర్వే సమస్యలపై సమగ్ర సమీక్ష.**

మణుగూరు. సెప్టెంబర్ 3 (డి డి 9వార్త)

భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం (ఉమ్మడి ఖమ్మం) జిల్లాల పరిధిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ అంశాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, సర్వే-రీ సర్వే, కేడస్ట్రల్, నాన్ కేడస్ట్రల్ గ్రామాల సమస్యలు, రెవెన్యూ-అటవీ శాఖల మధ్య ఉన్న సరిహద్దు వివాదాలపై గురువారం సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై,రెండు జిల్లాల పరిధిలోని వివిధ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై జిల్లా అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ప్రజలకు సంబంధించిన భూ సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పరిష్కరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేసే దిశగా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు. ఇళ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వెంటనే పరిష్కరించాలని,నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా గ్రామాల వారీగా సర్వే-రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు కేడస్ట్రల్, నాన్ కేడస్ట్రల్ గ్రామాలకు సంబంధించిన భూ రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని మంత్రి సూచించారు. రెవెన్యూ మరియు అటవీ శాఖల మధ్య ఉన్న సరిహద్దు వివాదాలను సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పరిశీలించి, వాస్తవ పరిస్థితులను గుర్తించి సమస్యలకు పరిష్కారం చూపాలని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యల కారణంగా సామాన్య ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పినపాక నియోజకవర్గ పరిధిలో రెవెన్యూ, అటవీ సరిహద్దులు, సర్వే-రీ సర్వేకు సంబంధించిన సమస్యలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో భూములకు సంబంధించిన సమస్యల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, సంబంధిత సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.పినపాక నియోజకవర్గంలోని కేడస్ట్రల్, నాన్ కేడస్ట్రల్ గ్రామాల్లో సర్వే-రీ సర్వే ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.రెవెన్యూ-అటవీ సరిహద్దులకు సంబంధించి ప్రజలకు స్పష్టత కల్పించడంతో పాటు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ప్రజల భూ హక్కులు, భూ రికార్డుల విషయంలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు సూచించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో రెవెన్యూ, అటవీ శాఖలకు సంబంధించిన సరిహద్దు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

సమావేశంలో రెండు జిల్లాల పరిధిలోని రెవెన్యూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పరిస్థితి, సర్వే-రీ సర్వే పురోగతి, కేడస్ట్రల్, నాన్ కేడస్ట్రల్ గ్రామాల వివరాలు, రెవెన్యూ-అటవీ సరిహద్దు వివాదాలపై అధికారులు సమగ్ర వివరాలను మంత్రికి, ఎమ్మెల్యేలకు వివరించారు. ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యేలు కునంనేని సాంబశివరావు, జారే ఆదినారాయణ, కోరం కనకయ్య, రామ్‌దాస్ నాయక్, తెల్లం వెంకట్రావు, మట్టా రఘుమయి, జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీఓ, జిల్లా ఎస్పీతో పాటు ఖమ్మం జిల్లా మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతురాజ్యం కాదు, రావణ రాజ్యం కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బిఆర్ఎస్ ధ్వజం.

- **సాగునీరు ఇవ్వ చేతగాని అసమర్థ ప్రభుత్వం..!**
- **రైతుల భూములు నిషేధిత జాబితాలో ఎందుకు..?**
- **అసైన్డ్ భూముల సంగతి అటకెక్కిందా..?**
- **షాపుల్లో లేని యూరియా యాపుల్లో దొరుకుతుందా..?**
- **హామీలను అటకెక్కించిన ముఖ్యమంత్రి.**
- **రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ భారీ నిరసన ర్యాలీ..**

మణుగూరు. సెప్టెంబర్ 3(డి డి 9వార్త)



కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తీవ్ర అన్యాయం చేసిందని బీఆర్ఎస్ పార్టీ అశ్వాపురం మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ ఆరోపించారు. రైతు సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో రైతుల కష్టాలు మరింత పెరిగాయని విమర్శించారు.

రైతురాజ్యం వస్తుందని ఆశిస్తే,రావణ రాజ్యం వచ్చింది అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోకుండా రైతాంగాన్ని ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు.

రైతు బీమా పథకాన్ని ఎత్తివేసారని, రుణమాఫీ అసంపూర్తి గా చేశారన్నారు.

గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతుల కోసం అమలు చేసిన రైతు బీమా వంటి పథకాలు రైతు కుటుంబాలకు భరోసా కల్పించాయని అన్నారు.అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు బీమా విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు.అదేవిధంగా రైతులకు హామీ ఇచ్చిన రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు.

ఎన్నికల సమయంలో రైతులకు సంవత్సరానికి రైతు భరోసా కింద రూ.15 వేల చొప్పున అందిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర, సన్న వడ్లకు రూ.500 బోనస్,కౌలు రైతులకు రైతు భరోసా వంటి హామీలు ఇచ్చినా వాటి అమలులో ప్రభుత్వం విఫలమైందని అన్నారు.

కౌలు రైతులకు ఇస్తామన్న భరోసా ఏదని,

రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేల చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఆ హామీ అమలు పరిస్థితి ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలపై నిర్లక్ష్యం

రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయడం లేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ధాన్యం కొనుగోలులో రైతులు ఇబ్బందులు పడుతున్నారని,

సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి చివరకు ఒక సీజన్ కు మాత్రమే పరిమితం చేశారని, దాన్ని ఈ సంవత్సరం ఏడు రకాల వడ్ల ను సాగు చేసిన వారికే అంటూ బోనస్‌ను బోగస్‌గా మార్చారని విమర్శించారు.

యూరియా కోసం రైతుల అవస్థలు పడుతున్నారని

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని కోడి అమరేందర్ యాదవ్ అన్నారు.పంటల సాగు కీలక దశలో ఎరువులు సకాలంలో అందించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు.

యూరియా కోసం యాపులు పెట్టిన రాబందు ప్రభుత్వం అంటూ ఘాటుగా విమర్శించారు. రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో, సరిపడా అందించాలని డిమాండ్ చేశారు.

మారెళ్లపాడు ప్రాజెక్టును పూర్తి చేయాలి..

అశ్వాపురం మండల రైతాంగానికి సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును త్వరిత గతిన పూర్తి చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పనుల్లో జాప్యం కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

అలాగే రైతుల భూములను నిషేధిత జాబితాలో చేర్చారని,ఎన్నికల అప్పుడు పట్టాలు ఇస్తానన్న ప్రభుత్వం నేడు చేతులెత్తేసిందని, తక్షణమే నిషేధిత భూముల జాబితాలో సంబంధిత సర్వే నెంబర్లను తొలగించాలని, నెల్లిపాక శివారులోని సుమారు 1,000 నుంచి 1,100 ఎకరాల భూములకు సంబంధించిన 190 సర్వే నంబర్ సమస్యను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతుల పక్షాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపిరెడ్డి,కంచగట్ల వీరభద్రం,మొగిళ్ల వీరారెడ్డి,చిలక వెంకటరామయ్య,తూము రాఘవులు, మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య,నెల్లిపాక సర్పంచ్ మండ్రు రామకృష్ణ,గొల్లగూడెం సర్పంచ్ కోండ్రు సోమయ్య,ఆనందపురం సర్పంచ్ ముర్రం సమ్మయ్య, కళ్యాణపురం సర్పంచ్ లకావత్ రామారావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ,అనందపురం ఉపసర్పంచ్ దేవన బోయిన మహేష్,మల్లెలమడుగు ఉపసర్పంచ్ గాడిద మహేష్,నాయకులు గొర్రె ముచ్చ వెంకటరమణ,బొర్రా శ్రీను,గుంపెన శ్రీను,నజీర్ సోను,కడారి వేణు,శివరకు డాక్టర్ బాబు,ఇసంపల్లి పున్నారావు,తదితరులు, నాయకులు, కార్యకర్తలు,యువజన నాయకులు,రైతులు పాల్గొన్నారు.

మెదక్ మెడికల్, నర్సింగ్ కాలేజీలను వెంటనే పూర్తి చేయాలి

మెదక్ డి డి 9వార్త

మెదక్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, హాస్టల్ భవనాల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, ఏడాదిలోగా భవనాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. ఈ మేరకు మెదక్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ,నర్సింగ్ కాలేజీ, హాస్టల్ భవనాల నిర్మాణ పురోగతి, మెదక్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ పనితీరుపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గురువారం సమీక్ష చేశారు. కోఠిలోని టీజీఎంఎస్ఐడీసీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డా.క్రిస్టినా జడ్ చొంగ్తు, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ, డా. గౌరవ్ ఉప్పల్, హెల్త్ అండ్ ఫ్యామికీ వెల్ఫేర్ కమిషనర్, డా.సంగీత సత్యనారాయణ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డా. వాణి, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డా. రవిందర్ నాయక్, మెదక్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్, మెదక జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్, సంగారెడ్డి నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సుమారు 40 కోట్ల రూపాయలతో నిర్మించిన సంగారెడ్డి నర్సింగ్ కాలేజీ భవనం ప్రారంభానికి సిద్ధమైందని టీజీఎంఎస్ఐడీసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు మంత్రికి తెలిపారు. కాలేజీ బిల్డింగ్ ప్రారంభించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. సుమారు రూ.156 కోట్ల రూపాయలతో చేపడుతున్న మెదక్ మెడికల్ కాలేజీ, హాస్టల్స్, నర్సింగ్ కాలేజీ భవనాల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. పనుల్లో వేగం పెంచాలని, ఏడాదిలోగా అన్ని భవనాలను స్టూడెంట్స్‌కు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం అద్దె భవనాల్లో కాలేజీలు, హాస్టళ్లు కొనసాగుతున్నాయని.. వాటిల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని హెల్త్ సెక్రటరీ, డీఎంఈని మంత్రి ఆదేశించారు. వెంటనే వెళ్లి మెదక్ మెడికల్, నర్సింగ్ కాలేజీలు, హాస్టల్ భవనాలను విజిట్ చేయాలని డీఎంఈని మంత్రి ఆదేశించారు. అవసరమైతే, అన్ని సౌకర్యాలు ఉన్న ఇతర భవనాలను అద్దెకు తీసుకుని, హాస్టళ్లను అక్కడికి మార్చాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం పాత భవనంలోనే మెదక్ జనరల్ హాస్పిటల్ కొనసాగుతోందని, త్వరలోనే కొత్త హాస్పిటల్ భవనాలను మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు.



ప్రతి ఇంటా సంక్షేమం ... ప్రతి అడుగులో అభివృద్ధి...

- ప్రజల కోసం... ప్రజలతో కలసి...
- ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకుసాగుతున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం...
- ఆరు గ్యారంటీల అమలుతో పేదలు,రైతులు, మహిళలు,యువతకు అండగా ప్రజా ప్రభుత్వం





బోనకల్,సెప్టెంబర్ 03, (డిడీ9 వార్త):

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా గురువారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు కర్నాటి రామకోటేశ్వర ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు, అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కర్నాటి రామకోటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ముందుకు సాగుతోందన్నారు.

కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి కింద అర్హత కలిగిన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, యువతకు విద్యా-ఉపాధి అవకాశాలు, చేయూత వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందనీ తెలిపారు.

మహిళలకు మహాలక్ష్మి భరోసా

మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా మహిళలపై ప్రయాణ భారం తగ్గిందని ప్రభుత్వం పేర్కొంది. అలాగే రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు.

200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

గృహజ్యోతి పథకం ద్వారా అర్హత కలిగిన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోంది. దీంతో తక్కువ విద్యుత్ వినియోగించే పేద, మధ్యతరగతి కుటుంబాలకు విద్యుత్ బిల్లుల భారం తగ్గే అవకాశం ఏర్పడింది.

రైతులకు రైతు భరోసా

వ్యవసాయ రంగానికి అండగా రైతు భరోసా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. రైతులు, వ్యవసాయ రంగంపై ఆధారపడిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వ్యవసాయాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంటోంది. 2026లో రైతు భరోసా నిధులను విడుదల చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది.

ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల సాకారం

ఇల్లు లేని అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోంది. అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించే విధానం ప్రకటించింది.

ఆరోగ్యానికి చేయూత

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య చికిత్సకు అందించే పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ముఖ్యమైన నిర్ణయాల్లో ఒకటిగా ప్రభుత్వం పేర్కొంది.

యువతకు ఉద్యోగాలపై దృష్టి

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టింది. 2026లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 70 వేల ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేసిందని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ, విద్యా అవకాశాలను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వెల్లడించారు.

ప్రజా పాలనకు ప్రాధాన్యం

అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల నుంచి నేరుగా దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించింది. వివిధ సంక్షేమ పథకాల కోసం భారీ సంఖ్యలో దరఖాస్తులు స్వీకరించి, అర్హత ఆధారంగా లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియ చేపట్టింది.

1000 రోజుల పాలనలో సంక్షేమం-అభివృద్ధిని సమన్వయం చేస్తూ తెలంగాణను మరింత ముందుకు తీసుకెళ్లడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ "ప్రజల ప్రభుత్వం-ప్రజల కోసం ప్రభుత్వం" అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భూక్య గణేష్, సర్పంచులు పిల్లలమర్రి నాగేశ్వరరావు,యర్రంశెట్టి సుబ్బారావు,వట్టికుంట రామకృష్ణ,పాసంగలపాటి కోటేశ్వరరావు,చేబ్రోలు వెంకటేశ్వర్లు,భగం నాగేశ్వరరావు, దస్తగిరి ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

నేడు లక్ష్మీతాయారు అమ్మవారికి పుష్పాంజలి సేవ

భద్రాచలం టౌన్,
సెప్టెంబరు 3 (డిడి 9 వార్త)

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రావణమాస నాలుగో శుక్రవారం సందర్భంగా నేడు లక్ష్మీతాయారు అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె. దామోదర్ రావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు అమ్మవారికి 'పుష్పాంజలి' సేవ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల పుష్పాలతో అమ్మవారికి విశేష అర్చన, ప్రత్యేక భోగ నివేదనతో పాటు మంత్రపుష్పం కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. శ్రావణమాసంలో అమ్మవారి అనుగ్రహం పొందేందుకు నిర్వహించే ఈ విశేష సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మీతాయారు అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అధికారులు కోరారు. భక్తుల సౌకర్యార్థం పూజా కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి దర్శనం, పుష్పాంజలి సేవలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.



బీజేపీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులుగా గంగుల నాగేశ్వరరావు, వీరపనేని అప్పారావు

- పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాం


బోనకల్,సెప్టెంబర్ 3, (డిడీ9 వార్త):

భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులుగా బోనకల్ మండలానికి చెందిన గంగుల నాగేశ్వరరావు, రావినూతల గ్రామానికి చెందిన వీరపనేని అప్పారావును నియమించారు.ఈ మేరకు ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు వారి ఇద్దరికి నియామక పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన గంగుల నాగేశ్వరరావు, వీరపనేని అప్పారావు మాట్లాడుతూ పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతకు వందకు వంద శాతం న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు బోనకల్ మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు అంకిత భావంతో పనిచేస్తామని తెలిపారు.

ఒక సాధారణ కార్యకర్తగా పార్టీ కోసం పని చేసిన వారికి కూడా సముచిత గుర్తింపు, బాధ్యతలు అప్పగించడం బీజేపీలో కార్యకర్తలకు ఉన్న ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. తమకు ఈ అవకాశం కల్పించిన ఖమ్మం జిల్లా పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి,పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వారు తెలిపారు. నూతనంగా నియమితులైన గంగుల నాగేశ్వరరావు, వీరపనేని అప్పారావుకు బోనకల్ మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.



జిఎస్ శాంతినికేతన్ లో కృష్ణాష్టమి వేడుకలు

- జిఎస్ శాంతినికేతన్ లో కృష్ణాష్టమి వేడుకలు

చర్ల, సెప్టెంబర్ 3 (డిడి 9 వార్త)



చర్ల మండల కేంద్రంలోని జి.ఎస్ శాంతినికేతన్ పాఠశాలలో కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇతిహాసాల ప్రకారం శ్రీ మహా విష్ణువు ఎనిమిదవ అవతారం శ్రీకృష్ణుని జన్మదినం అయినందున ఈరోజును జన్మాష్టమి అని కూడా పిలుస్తారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చిన్ని కృష్ణుడు,గోపికల వేషధారణలో పాల్గొని ఆటపాటలతో అందరిని అలరించారు. అనంతరం కృష్ణాష్టమి రోజున ఐకమత్యానికి ప్రతీకగా జరుపుకునే ఉట్టి కొట్టుట (ఉట్ల పండుగ) కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినులు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అలంకరించి ఏర్పాటు చేసిన ఉట్టి, రంగురంగుల పువ్వులతో అలంకరించిన సెల్ఫీ ఫ్రేమ్ ఆకర్షణగా నిలిచి అందరిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించినందుకు పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయ బృందాన్ని చిన్నారుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గౌరీ శంకర రావు,వైస్ ప్రిన్సిపల్ దుర్గ, ఉపాధ్యాయినిలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వీజీపీపీ లో జలసిరి కార్యక్రమం

చర్ల, సెప్టెంబర్ 3 (డిడి 9 వార్త)

చర్ల మండలంలోని మొగల్లపల్లి గ్రామ పంచాయతీ నందు వీబీ జీ రామ్ జీ పథకంలో వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక (వీజీపీపీ)లో భాగంగా గురువారం మొదటి గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమం, గ్రామ అభివృద్ధికై పథకంలో అనుమతించబడిన పనుల వివరాల గురించి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుప్పా సత్యవతి, ఉప సర్పంచ్ ఎడ్ల రామదాసు, ఏపీఓ ఉర్సు సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, టిఏ బాలరాజు, మొగల్లపల్లి గ్రామ ప్రజలు హాజరయ్యారు.



శిరీష కుటుంబానికి రూ.కోటి ఆర్థిక పరిహారంగా ప్రకటించాలి


చర్ల, సెప్టెంబర్ 3 (డిడి 9 వార్త)



చర్ల మండల కేంద్రంలో గురువారం బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యాసం సిద్ధార్థ పూలే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన కొత్తగూడెం జిల్లా ఆదివాసీ బిడ్డ ఊకే శిరీష ను హత్య చేసిన నరహంతకున్ని అరెస్ట్ చేయడమే కాకుండా, జీవితకాలం శిక్ష విధించి,ఆదివాసీ చట్టాలను బలోపేతం చేసే విధంగా నిర్ణయాలు తీసుకొని ముఖ్యంగా మహిళలకు పూర్తిగా రక్షణ కల్పించాలని అన్నారు. అదేవిధంగా శిరీష కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక పరిహారం ప్రకటించి ఆ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆ ప్రభుత్వాన్ని ఆదుకోవాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మెంబర్ వీసంపల్లి నర్సింహారావు, భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడు చెన్నం మోహన్ రావు, మండల అధ్యక్షులు పాయల మోహన్ రావు, కాకా నర్సయ్య, దుర్వా నరసింహారావు, కారం జనార్ధన్, జోగయ్య, సోయం మంగతాయి, పాయల ప్రమీల, కారం వెంకటలక్ష్మి, మొడెం రాములు, కాక రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఫారిన్ కాంట్రిబ్యూషన్ కమిటీ సభ్యుడిగా ఎంపీ ధర్మపురి అర్వింద్

నిజామాబాద్ జిల్లా, (డిడి9 వార్త):



ఫారిన్ కాంట్రిబ్యూషన్ అమెండ్మెంట్ బిల్ 2026 పై ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీలో నిజామాబాద్ లోక్‌సభ సభ్యుడు ధర్మపురి అర్వింద్ స్థానం దక్కించుకున్నారు. ఈ మేరకు కమిటీ సభ్యుల జాబితాతో లోక్‌సభ గురువారం అధికారిక బులెటిన్ విడుదల చేసింది. లోక్‌సభ, రాజ్యసభలకు చెందిన మొత్తం 31 మంది ఎంపీలతో ఈ జాయింట్ కమిటీని రూపకల్పన చేశారు.

ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ.. కీలకమైన పార్లమెంటరీ కమిటీలో భాగస్వామ్యం కల్పించినందుకు ప్రధాని నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ భద్రత, పారదర్శకత, దేశ ప్రయోజనాలను ప్రామాణికంగా తీసుకుని బిల్లుపై కమిటీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తానని స్పష్టం చేశారు. నిజామాబాద్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా సమస్యలపై పోరాడుతూనే, దేశహితానికి సంబంధించిన అంశాల్లో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తానని పేర్కొన్నారు.

బొగ్గు డిస్పాచ్‌లో జీడీకే ఓసీ-5 రికార్డు!

- ఒకేరోజు 13,024 టన్నుల బొగ్గు డిస్పాచ్.. లక్ష్యానికి 146 శాతం సాధన
- సమష్టి కృషితోనే ఘనత సాధ్యమైంది: ఆర్జీ-1 జీఎం డి. లలిత్‌కుమార్

పెద్దపల్లి బ్యూరో, సెప్టెంబరు 03 (డిడీ9 వార్త):

సింగరేణి రామగుండం ఏరియా 1 పరిధిలోని జీడీకే ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు 5 బొగ్గు డిస్పాచ్‌లో సరికొత్త రికార్డు సృష్టించింది. బుధవారం (సెప్టెంబర్ 2) ఒకేరోజు 13,024 టన్నుల బొగ్గును డిస్పాచ్ చేసి సత్తా చాటింది. రోజువారీగా 8,907 టన్నుల లక్ష్యానికిగాను 13,024 టన్నులు డిస్పాచ్ చేయడంతో 146 శాతం లక్ష్యాన్ని సాధించింది.

ఈ సందర్భంగా ఆర్జీ1 జనరల్ మేనేజర్ డి. లలిత్‌కుమార్ రికార్డు సాధనకు కృషి చేసిన ఓసీపీ అధికారులు, సూపర్‌వైజర్లు, కార్మికులు, కాంట్రాక్టు సిబ్బంది, యూనియన్ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. సమష్టి కృషితో లక్ష్యాలను అధిగమించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఇదే స్ఫూర్తితో పనిచేసి రామగుండం ఏరియాలోని అన్ని గనులు వార్షిక ఉత్పత్తి, డిస్పాచ్ లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని జీఎం పిలుపునిచ్చారు.



ఆర్ఎఫ్‌సీఎల్‌లో కార్పొరేట్ స్కూల్ వద్దు!

- **'శ్రీచైతన్య'కు బదులు జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలి**
- **విద్యా వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలి.. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం డిమాండ్**

పెద్దపల్లి బ్యూరో, (డీడీ9 వార్త):

ఆర్ఎఫ్‌సీఎల్ పరిధిలోని శ్రీచైతన్య హైస్కూల్‌కు బదులుగా జవహర్ నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం డిమాండ్ చేశారు. 'ఆర్ఎఫ్‌సీఎల్‌లో శ్రీచైతన్య హైస్కూల్ వద్దు.. జవహర్ నవోదయ విద్యాలయం ముద్దు' అనే నినాదంతో గురువారం అంబేద్కర్ సర్కిల్‌లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన చేపట్టారు.

ఈ సందర్భంగా ప్రీతం మాట్లాడుతూ.. పెద్దపల్లి జిల్లాకు ఒక జవహర్ నవోదయ విద్యాలయం కేటాయిస్తామని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వం' అని చెప్పుకునే పాలకులు విద్యారంగంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటుకు అవసరమైన స్థలం, క్యాంపస్ ఆర్ఎఫ్‌సీఎల్‌లో అందుబాటులో ఉన్నందున.. కార్పొరేట్ పాఠశాలకు బదులుగా నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని అన్నారు.

ఎన్‌టీపీసీలోని సెయింట్ క్లేర్ పాఠశాలకు యాజమాన్యం వివిధ సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ ఫీజుల విషయంలో పరిమితులు ఉన్నాయని ప్రీతం పేర్కొన్నారు. అదే విధంగా ఆర్ఎఫ్‌సీఎల్ యాజమాన్యం శ్రీచైతన్య పాఠశాలకు మౌలిక వసతులు కల్పిస్తున్నప్పటికీ అధిక ఫీజుల వసూళ్లపై స్పందించకపోవడం సరికాదని అన్నారు. తమకు అందిన వివరాల ప్రకారం పదో తరగతి విద్యార్థులకు వివిధ కేటగిరీల్లో రూ.70,800, రూ.51,300 వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్పొరేట్ పాఠశాలకు బదులుగా జవహర్ నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసి స్థానిక విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ప్రీతం డిమాండ్ చేశారు. ఆర్ఎఫ్‌సీఎల్‌లో నవోదయ విద్యాలయం ఏర్పాటు చేసే వరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు, ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు తడిగొప్పుల అనూప్‌సాయి, గొడిసెల ప్రణీత్, అభిషేక్, శ్రావణ్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణాష్టమి వేడుకల్లో అలరించిన షైన్ హై స్కూల్ చిన్నారులు

బోనకల్,సెప్టెంబర్ 03,(డిడి9 వార్త):

మండల కేంద్రంలోని షైన్ హై స్కూల్లో శ్రీ కృష్ణ ష్టమి వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ షేక్ అన్సర్ పాషా ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారుల కృష్ణుడి వేషధారణలతో ఎంతో కనువిందు చేశారు ,పసుపు రంగు ధోతీ,తలపై నెమలి పించం, చేతిలో పిల్లనగ్రోవితో బుజ్జి కృష్ణులు చేసే అల్లరి, ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి,ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ షేక్ అన్సర్ పాషా మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉట్టికొట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పలువురు విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్,ప్రిన్సిపల్ అయిటి పాముల శ్వేత,అడ్మిని స్ట్రేటర్ డేగల వేలాద్రి,ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఐఈడీ పేలుడు కలకలం వెదురు కోసం వెళ్లిన వ్యక్తి మృతి..

- **కర్రెగుట్టల్లో విషాదం.. పాముునూరు పోలీస్ క్యాంపు సమీపంలో పేలుడు..**

సెప్టెంబర్ 03 డిడి9 వార్త వెంకటాపురం.

ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలంలో ఐఈడీ పేలుడు కలకలం రేపింది. వెదురు బొంగుల కోసం అడవికి వెళ్లిన ఏదుల్లా చెరువు కాలనీకి చెందిన మడకం నాగేశ్వరరావు (55) ఐఈడీ పేలుడులో మృతిచెందారు.

బుధవారం నాగేశ్వరరావుతో పాటు మరో ఐదుగురు అడవిలోకి వెళ్లారు. ఈ క్రమంలో సాయంత్రం సమయంలో పాముునూరు పోలీస్ క్యాంపునకు సమీపంలోని కర్రెగుట్టల ప్రాంతంలో ఐఈడీ పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి నాగేశ్వరరావు మృతిచెందడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అప్రమత్తమై ప్రాంతాన్ని పరిశీలించారు. సీఐ ముత్యం రమేష్, ఎస్ఐ తిరుపతిరావు ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగుతోంది. ఐఈడీ అక్కడ ఎలా అమర్చబడింది? ఎవరు అమర్చారు? ఘటనకు దారితీసిన పరిస్థితులు ఏమిటనే కోణాల్లో పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

అడవి ప్రాంతాల్లో పేలుడు పదార్థాలు ఉన్న నేపథ్యంలో స్థానికులు అప్రమత్తంగా ఉండాలని, పోలీసుల అనుమతి లేకుండా ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లవద్దని అధికారులు సూచించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తు అనంతరం వెల్లడికానున్నాయి.



కాంగ్రెస్ దగా పాలనపై.. రైతు గళం!

- **రైతాంగానికి తీరని అన్యాయం**
- **బసంత్‌నగర్‌లో బీఆర్ఎస్ రైతు సదస్సు.. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ధ్వజం**

పెద్దపల్లి బ్యూరో, సెప్టెంబరు 03 (డీడీ9 వార్త):



కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగం పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, రైతాంగ సమస్యలను ఎండగట్టేందుకు పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లోని జీఎం గార్డెన్‌లో గురువారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మురళీధర్‌రావు అధ్యక్షతన రైతు సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతాంగం తీవ్ర నిరాశ, నిస్పృహలకు గురవుతోందని విమర్శించారు. రైతుల సమస్యలు, సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాబోయే ఎనిమిది రోజుల పాటు నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

రాజకీయాల్లో డబ్బుల కంటే ప్రజాబలమే ముఖ్యమని చందర్ అన్నారు. పెద్దపేట గ్రామంలో ప్రత్యర్థులు రూ.20 లక్షలు ఖర్చు చేసినప్పటికీ.. బీఆర్ఎస్ పార్టీ కేవలం ప్రజల మద్దతుతో విజయం సాధించిందని గుర్తుచేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. రైతాంగానికి అండగా బీఆర్ఎస్ ఎప్పటికీ పోరాడుతుందని స్పష్టం చేశారు.

రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు కాంగ్రెస్ పాలనలో రైతాంగానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించేందుకు వరుస కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. పోరాటాన్ని ఉధృతం చేసేందుకు ప్రతి కార్యక్రమానికి ప్రత్యేక సమన్వయకర్తలను నియమించినట్లు వెల్లడించారు.

ఈ సదస్సులో బీఆర్ఎస్ నాయకులు మూల విజయరెడ్డి, హరీష్‌రెడ్డి, రాగం శ్రీనివాస్, సతీష్, బండారి ప్రవీణ్, రామారావుపల్లె వెంకటేష్, పద్మ, సమ్మయ్య యాదవ్, అలవాల రాజయ్య, శ్రీవాణి కిరణ్, మధికరెడ్డి ప్రసంతి తదితరులతో పాటు నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, ఉపసర్పంచులు, కార్పొరేటర్లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలకు.. భారీ ఏర్పాట్లు!

- **గతంలో కంటే ఘనంగా, ప్రశాంతంగా శోభాయాత్ర–నిమజ్జనం**
- **ప్రభుత్వ శాఖలు, సింగరేణి, ఎన్‌టీపీసీ సమన్వయంతో ఏర్పాట్లు.. ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్**

పెద్దపల్లి బ్యూరో, సెప్టెంబరు 03 (డీడీ9 వార్త):

గణేష్ ఉత్సవాలు, శోభాయాత్ర, నిమజ్జనోత్సవాన్ని గతంలో కంటే మరింత వైభవంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్‌ఠాకూర్ సూచించారు. గురువారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచిర్యాల, చెన్నూరు ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో వినాయక విగ్రహాలు గోదావరి బ్రిడ్జి వద్ద నిమజ్జనానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాల ప్రభుత్వ అధికారులు, సింగరేణి, పోలీసు అధికారుల సహకారం తీసుకోవాలని సూచించారు. రామగుండం నగర పరిధిలోని విగ్రహాలన్నింటినీ ఒకేరోజు నిమజ్జనం చేయాలని వస్తున్న విజ్ఞప్తుల మేరకు తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు.

గణేష్ మండపాల ఏర్పాటు సమయంలో రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు వెళ్లేందుకు మార్గం ఉండేలా మండపాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. మండపాల నిర్వాహకులు రోడ్లు తవ్వకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.

ఎన్‌పీడీసీఎల్ ద్వారా ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నందున ప్రమాదకరంగా అక్రమంగా విద్యుత్ తీగలను లైన్లకు తగిలించవద్దని హెచ్చరించారు. షార్ట్‌సర్క్యూట్ ప్రమాదాలను నివారించేందుకు ఎంసీబీలు ఏర్పాటు చేసుకోవాలని, మండపాల వద్ద ఇసుక బకెట్లు, నీటి డ్రమ్ములు సిద్ధంగా ఉంచాలని సూచించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

గణేష్ ఉత్సవాలు, నిమజ్జనంలో సహాయ సహకారాలు అందించేందుకు వలంటీర్ల సేవలను వినియోగించుకోవడంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలు కూడా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పనిచేసేందుకు తమ సిబ్బందిని కేటాయించాలని రాజ్‌ఠాకూర్ కోరారు.

ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా రోడ్ల మధ్యలో వాహనాలు నిలపకుండా నిర్దిష్ట పార్కింగ్ ప్రదేశాలను వినియోగించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ.. సింగరేణి, ఎన్‌టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, జెన్‌కో సంస్థలు నగర పాలక సంస్థతో సమన్వయం చేసుకుని గతేడాది కంటే మెరుగైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నిమజ్జనానికి విగ్రహాలు సాఫీగా తరలేందుకు రోడ్లపై గుంతలను యుద్ధప్రాతిపదికన పూడ్చాలని, రహదారులకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని సూచించారు. నిమజ్జనం రోజున విద్యుత్ అంతరాయం లేకుండా ఎన్‌పీడీసీఎల్ అధికారులు చర్యలు తీసుకోవాలని, గోదావరి బ్రిడ్జి వద్ద మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. వినాయక చవితి నుంచి నగరంలోని అన్ని కూడళ్లలో సిరీస్ బల్బులతో అలంకరణ చేపట్టాలని సూచించారు. బిపవర్‌హౌస్ నుంచి గోదావరి బ్రిడ్జి వరకు పారిశుద్ధ్య నిర్వహణతో పాటు వీధి దీపాలన్నీ వెలిగేలా చర్యలు తీసుకోవాలని హెచ్‌కేఆర్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల సమన్వయంతో గణేష్ ఉత్సవాలు, నిమజ్జనోత్సవ ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. రోడ్ల గుంతల పూడ్చివేత, ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు, విద్యుత్ దీపాల ఏర్పాటు, బారికేడింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

డీఎంహెచ్ఓ పవిత్ర మాట్లాడుతూ.. నిమజ్జనం రోజున అంబులెన్స్‌లతో పాటు ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఏసీపీ మడత రమేష్ మాట్లాడుతూ... గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మరింత అప్రమత్తంగా సేవలు అందిస్తామని చెప్పారు. విగ్రహాలను సాధ్యమైనంత త్వరగా తరలించేందుకు ఉత్సవ కమిటీలు, మండపాల నిర్వాహకులు సహకరించాలని కోరారు.

ఏసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రాఫిక్ విధుల్లో ఉన్న సిబ్బందికి సహకరించాలని, రోడ్ల మధ్యలో వాహనాలను పార్కింగ్ చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, పలుపురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ అధికారులు, సింగరేణి, ఎన్‌టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, జెన్‌కో, ఎన్‌పీడీసీఎల్ అధికారులు, పోలీసు అధికారులు, హెచ్‌కేఆర్ ప్రతినిధులు, వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్, హిందూ వాహిని ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





రైతు బాంధవుడు కేసీఆర్.. రైతు ద్రోహి రేవంత్‌రెడ్డి!

- **కేసీఆర్ హయాంలో రైతులకు అండగా పథకాలు**
- **కాంగ్రెస్ పాలనలో రైతులు ఇబ్బందులు పడుతున్నారంటూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాల హరీష్‌రెడ్డి ధ్వజం**

పెద్దపల్లి బ్యూరో, సెప్టెంబరు 03 (డీడీ9 వార్త):

కేసీఆర్ హయాంలో రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేయగా.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాల హరీష్‌రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల్లో హామీలను అమలు చేయలేదని నిరసిస్తూ చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా గురువారం పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లోని జీఎం గార్డెన్‌లో 'వ్యవసాయ విధ్వంసం-22ఏ' అంశంపై రైతు సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా హరీష్‌రెడ్డి మాట్లాడుతూ "రైతు బాంధవుడు కేసీఆర్.. రైతు ద్రోహి రేవంత్‌రెడ్డి" అని విమర్శించారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్‌తో పాటు సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రైతులకు అండగా నిలిచారని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు హామీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, రైతుబీమాపై నిర్లక్ష్యం వహిస్తోందని హరీష్‌రెడ్డి ఆరోపించారు. యూరియా, డీఏపీ కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

యూరియా బస్తా రూ.270కు లభించాల్సి ఉండగా.. బ్లాక్ మార్కెట్‌లో రూ.500 వరకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. వరి కొనుగోళ్లలో కోతలు విధిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సాగునీరు, 24 గంటల విద్యుత్, రైతుబంధు, సకాలంలో ఎరువులతో రైతులకు భరోసా కలిగిందని హరీష్‌రెడ్డి అన్నారు. అదే సమయంలో భూముల విలువలు కూడా పెరిగాయని పేర్కొన్నారు. ప్రస్తుతం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని విమర్శించారు.



రైతుల కన్నీళ్లతో నడిచే ప్రభుత్వం ఎంతోకాలం కొనసాగదని, రాబోయే ఎన్నికల్లో రైతులు, అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మేకల సమ్మయ్య యాదవ్, అల్లం నారాయణ, బండారి ప్రవీణ్, జహీద్ భాషా, పోలాడి శ్రీనివాసరావు, బూరుగు వంశీకృష్ణ, బక్కి కిషన్, చొప్పరి శ్రీనివాస్, సార్ల ఉదయ్, ఎర్రవెల్లి శ్రీనివాసరావు, నూతి రాజకుమార్, కొండ సురేష్, పోయిల రవి, మేకల రామస్వామి, బొట్ల పోషం, గొర్రె శంకర్, గొర్రె సర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఐఈడీ పేలుడులో మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా..

- **నాగేశ్వరరావు కుటుంబానికి ప్రభుత్వం, పార్టీ అండగా ఉంటుందని హామీ..**

వెంకటాపురం, సెప్టెంబర్ 03 (డిడి9 వార్త):

ఐఈడీ బాంబు పేలుడు ఘటనలో మృతిచెందిన నూగూరు గ్రామానికి చెందిన మడకం నాగేశ్వరరావు కుటుంబాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గురువారం పరామర్శించారు. నూగూరుకు చేరుకున్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

కర్రిగుట్టల సమీప అటవీ ప్రాంతంలో వెదురు బొంగుల కోసం వెళ్లిన సమయంలో ఐఈడీ పేలడంతో నాగేశ్వరరావు మృతిచెందిన ఘటనపై ఎమ్మెల్యే ఆరా తీశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఆయన, ఈ కష్టకాలంలో ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ తరపున కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అనంతరం ఎస్సై కే. తిరుపతిరావును ఘటనకు సంబంధించిన వివరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఐఈడీ పేలిన పరిస్థితులు, పోలీసుల దర్యాప్తు తదితర అంశాలపై ఆరా తీశారు.



ఈ కార్యక్రమంలో ఏసీఎస్ చైర్మన్ చిడెం మోహన్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టెం సాయి, జిల్లా కాంగ్రెస్ నాయకులు, నూగూరు సర్పంచ్ ఇండ్ల శ్రీనివాసరావు, ఆదివాసీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ 1000 రోజుల బాకీ కార్డుల పంపిణీ

- ఎన్నికల హామీలపై ప్రభుత్వాన్ని నిలదీసిన బీఆర్ఎస్
- హామీలు ఘనం.. అమలు శూన్యం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకుల విమర్శలు
- ప్రజలకు ఇచ్చిన హామీలు ఎక్కడ?
- 1000 రోజులు పూర్తయినా.. హామీలకు మోక్షమెప్పుడు?
- బోనకల్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బాకీ కార్డుల పంపిణీ
- కాంగ్రెస్ హామీలపై ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాలి
- మాజీ జెడ్పీటీసీ బానోత్ కొండ





బోనకల్,సెప్టెంబర్ 3, (డీడీ9 వార్త):

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజుల పాలన పూర్తయిన సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో "కాంగ్రెస్ 1000 రోజుల బాకీ కార్డులు" పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బానోత్ కొండ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని, వాటిలో అనేక హామీలు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులు, బీడీ కార్మికులకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్, రైతు భరోసా, ప్రతి పంటకు రూ.500 బోనస్, రైతు కూలీలకు ఆర్థిక సాయం, నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, కళ్యాణలక్ష్మి-షాదీ ముబారక్ కింద తులం బంగారం, స్కూటీల వంటి హామీలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిందని గుర్తు చేశారు.

"1000 రోజుల పాలన పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఇంకా అనేకం పెండింగ్‌లోనే ఉన్నాయి. హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రజలకు రావాల్సిన ప్రయోజనాలను వెంటనే అందించి, ఎన్నికల హామీలను అమలు చేయాలి" అని బానోత్ కొండ డిమాండ్ చేశారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు, వాటి అమలు పరిస్థితిని గుర్తు చేసేందుకే బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజల ముందుంచి, వాటి అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో బోనకల్ సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ, వేమూరి ప్రసాదరావు, పర ప్రసాదరావు, కాకాని శ్రీనివాస్‌రావు, కేతినేని సత్యనారాయణ, గొల్లమందల రాజారావు, గుర్రాల చిట్టి, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ రవి, ఇటుకల శ్రీనివాస్‌రావు, బోనకల్ గ్రామ అధ్యక్షులు గుండపనేని సుధాకర్‌రావు, కార్యదర్శి తెల్లూరి రమేష్, గంగుల పుల్లయ్య, యార్లగడ్డ వెంకటేశ్వర్లు, మల్లెల వేలాద్రి, అంతోటి ఆదినారాయణ, నారపోగు విజయ్, బదావత్ గంగు, బానోత్ మురళి, గుగులోతు శ్రీను, అంతోటి నాగకృష్ణ, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా అమలు చేసి, తెలంగాణ ప్రజలకు రావాల్సిన ప్రయోజనాలను వెంటనే అందించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళన..

- ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కరిస్తా..
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

మణుగూరు. సెప్టెంబర్ 3 (డి డి 9వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట గురువారం నాడు పాలిటెక్నిక్ విద్యార్థులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.

"సేవ్ పాలిటెక్నిక్ సేవ్ అవర్ ఫ్యూచర్" అంటూ ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు.SBTET ని స్కిల్ యూనివర్సిటీ లో విలీనం చేయవద్దని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను ప్రత్యేకంగా నే కొనసాగించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. క్యాంప్ కార్యాలయం వద్ద విద్యార్థులు ఆందోళన చేస్తున్నారన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంటనే అక్కడికి చేరుకుని విద్యార్థుల సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. ఎస్ బి టి ఈ టి ను స్కిల్ యూనివర్సిటీ లో విలీనం చేయవద్దని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. దాంతో విద్యార్థులు ఆందోళనను విరమించారు.





నర్మెట్ట జెడ్పీహెచ్ఎస్‌లో ఎస్‌జీఎఫ్ క్రీడా ఎంపికలు

- నర్మెట్ట జెడ్పీహెచ్ఎస్‌లో ఎస్‌జీఎఫ్ క్రీడా ఎంపికలు

జనగామ (డిడి 9 వార్త)బ్యూరో

నర్మెట్ట మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 17వ ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా ఎంపికలు గురువారం ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్, జనగామ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపగోని శ్రీ ధర్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడలతో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు.





ఎంపికల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను చాటారు.

కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొలపాక స్వామి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు శ్రీదేవి, మాధవి, కె.సంగీతమాధురి, సతీష్, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

శ్రీ కోమల హైస్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారుల సందడి
- శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో ఆకట్టుకున్న విద్యార్థులు

భద్రాచలం, సెప్టెంబర్ 3 (డిడి9 వార్త)

భద్రాచల పట్టణంలోని శ్రీ కోమల హైస్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్, కరస్పాండెంట్ పలివెల రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలతో ముస్తాబై పాఠశాల ప్రాంగణానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

పాఠశాల ఆవరణంలో ఉత్సాహంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం విద్యార్థుల్లో పండుగ జోష్‌ను నింపింది. హిందూ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రతిబింబించేలా సాగిన ఈ వేడుకల ద్వారా ఉపాధ్యాయ బృందం కృష్ణాష్టమి పర్వదిన విశిష్టతను విద్యార్థులకు వివరించింది. భారతీయ సంస్కృతీ సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని డైరెక్టర్ పలివెల రవికుమార్ పేర్కొంటూ విద్యార్థులను అభినందించారు.

చిన్నారుల కేరింతలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం మొత్తం కోలాహలంగా మారింది.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సింధూజ, ఊర్మిళ, స్వప్న, స్వప్న ప్రియ, నాగమణి, మోహిని, రేవతి, సువర్ణ, స్వాతి, నాగలత, సిబ్బంది రాంబాబుతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



భారతీ విద్యానికేతన్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు..

సెప్టెంబర్03 డిడి9 వార్త వెంకటాపురం.

వెంకటాపురం మండల కేంద్రంలోని భారతీవిద్యా నికేతన్ హై స్కూల్ పాఠశాలలో కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇతిహాసాల ప్రకారం శ్రీ మహావిష్ణువు ఎనిమిదవ అవతారం శ్రీకృష్ణుని జన్మదినం అయినందున ఈరోజును జన్మాష్టమి అని కూడా పిలుస్తారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చిన్ని కృష్ణుడు,గోపికల వేషధారణలో పాల్గొని ఆటపాటలతో అందరిని అలరించారు. అనంతరం కృష్ణాష్టమి రోజున ఐకమత్యానికి ప్రతీకగా జరుపుకునే ఉట్టి కొట్టుట (ఉట్ల పండుగ) కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినులు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అలంకరించి ఏర్పాటు చేసిన ఉట్టి, ఆకర్షణగా నిలిచి అందరిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించినందుకు పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయ బృందాన్ని చిన్నారుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బెజ్జని సుజాత, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



హామీలు కాదు.. జీవో కావాలి!

- ఆటో కార్మికులకు తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి..
- బీఎంఎస్ ఆధ్వర్యంలో వెంకటాపురంలో భారీ నిరసన..

సెప్టెంబర్ 03 డిడి9 వార్త వెంకటాపురం.

ఆటో కార్మికుల సమస్యలపై ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడి తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) నాయకులు డిమాండ్ చేశారు. అలాగే కార్మిక, రవాణా శాఖ మంత్రులు జేఏసీ ప్రతినిధులతో వెంటనే చర్చలు జరిపి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో జాప్యాన్ని నిరసిస్తూ గురువారం వెంకటాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో బీఎంఎస్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు భారీ నిరసన చేపట్టారు. "హామీలు వద్దు..హక్కులు కావాలి", "సంక్షేమ బోర్డు జీవో వెంటనే విడుదల చేయాలి" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ఆగస్టు 27న రవాణా మంత్రి సమక్షంలో జేఏసీ ప్రతినిధులతో చర్చలు జరిపిన అధికారులు సెప్టెంబర్ 1న కార్మిక శాఖ మంత్రితో సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. అయితే సెప్టెంబర్ 1 గడిచిపోయినా హామీ అమలు కాకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "మరో వారం రోజుల్లో సమావేశం" అంటూ కాలయాపన చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, వారి భద్రత, సంక్షేమానికి భరోసా కల్పించేలా సంక్షేమ బోర్డు జీవోను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బీఎంఎస్ నాయకులు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీఎంఎస్ ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు మద్దుకూరు అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జై లక్ష్మీపతి, కోశాధికారి బొల్లికొండ దేవేందర్, కమిటీ సభ్యులు చిట్యాల శ్రీను, జనగామ మోహన్‌బాబు, దిలీప్, కొమ్మనపల్లి రాజు, గజ్జురు సత్యనారాయణ, కొడాలి సత్యం తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ ఆర్థిక అండ..

- ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి కంటికి రెప్పలా రక్షణ – గంప రాంబాబు..

సెప్టెంబర్ 03 డిడి9 వార్త వెంకటాపురం.

ఆపరేషన్ కగార్‌కు ముందు పోలీసులను లక్ష్యంగా చేసుకుని కర్రెగుట్టల్లో మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి మృతి చెందిన నూగురు గ్రామానికి చెందిన గిరిజనుడు మడకం నాగేశ్వరరావు కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలిచింది. మృతుడి కుటుంబానికి పార్టీ తరపున రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు.


బుధవారం పశువులను మేపేందుకు వెళ్లిన నాగేశ్వరరావు మందుపాతర పేలుడులో మృతి చెందగా, గురువారం ఉదయం మృతదేహం స్వగ్రామానికి చేరుకున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు మాట్లాడుతూ.. "సేవే మార్గం.. ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాం" అని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గతంలో కూడా వెంకటాపురం మండలంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీలు అటవీ ఉత్పత్తుల సేకరణకు వెళ్లేందుకు కూడా భయపడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, ఆదివాసీలకు పూర్తి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముడుంబా శ్రీనివాసరావు, కొండపర్తి నాని, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



‘ఆదివాసీ బిడ్డకు న్యాయం చేయలేరా?’

- **మంత్రి సీతక్కను ప్రశ్నించిన తనీష్ అల్లాడి**
- **చౌటప్పగూడెంలో శిరీష సమాధి వద్ద నివాళులు**
- **ఆదివాసీ ఆడబిడ్డకు న్యాయం చేయాలని డిమాండ్**
- **రెండు రోజుల్లో ఆసుపత్రిపై చర్యలు లేకపోతే జనసేన ఆందోళన**



అశ్వారావు పేట, సెప్టెంబర్ 3 (డిడి9 వార్త):

హైదరాబాద్‌లో దారుణ హత్యకు గురైన గిరిజన యువతి ఉకె శిరీష కుటుంబాన్ని జనసేన రాష్ట్ర నాయకులు తనీష్ అల్లాడి గురువారం పరామర్శించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని ములకలపల్లి మండలం చౌటప్పగూడెంలోని శిరీష సమాధి వద్ద నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా తనీష్ అల్లాడి మాట్లాడుతూ.. ఎన్నో అడ్డంకులను అధిగమించి అడవిని వీడి నగరానికి వచ్చి తన కాళ్లపై తాను నిలబడాలని ప్రయత్నించిన ఆదివాసీ ఆడబిడ్డను ప్రభుత్వం కాపాడుకోలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం శిరీషకు న్యాయబద్ధమైన న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మంత్రి సీతక్కను ఉద్దేశించి “మీరు కూడా ఆదివాసీ బిడ్డే కదా.. ఒక కోయ బిడ్డకు ఇంత అన్యాయం జరుగుతుంటే ఎందుకు స్పందించరు?” అని ప్రశ్నించారు. బాధిత కుటుంబానికి పరిహారం అందించడం మాత్రమే న్యాయం కాదని, ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

“మొన్న వచ్చి మాట్లాడి చెక్కు ఇచ్చి వెళ్లడం వల్ల న్యాయం జరిగినట్టేనా? డబ్బులతో మనుషుల ప్రాణాలకు విలువ కట్టగలరా?” అని నిలదీశారు. ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకే సీతక్క చిన్న వయసులో పోరాట బాట పట్టారని గుర్తుచేస్తూ, అదే ఆదివాసీ బిడ్డకు అన్యాయం జరిగినప్పుడు న్యాయం కోసం నిలబడాలని అన్నారు.

శిరీష హత్య జరిగిన ఆసుపత్రిని తక్షణమే సీజ్ చేసి, ఆసుపత్రి యాజమాన్య నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరపాలని తనీష్ అల్లాడి డిమాండ్ చేశారు. నిందితుడికి చట్టప్రకారం కఠిన శిక్ష విధించడంతో పాటు శిరీష కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.

“రెండు రోజుల్లో ఆసుపత్రిని సీజ్ చేయకపోతే జనసేన పార్టీ తరఫున ఆసుపత్రి ఎదుట ప్రత్యక్ష ఆందోళన చేపడతాం. శిరీషకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం” అని హెచ్చరించారు.

‘మా పిల్లలను బయటకు పంపాలంటే భయంగా ఉంది’

శిరీష కుటుంబాన్ని పరామర్శించే సమయంలో గ్రామ మహిళలు తమ పిల్లల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చదువుతున్న, ఉద్యోగాలు చేస్తున్న తమ పిల్లలను ఘటన తర్వాత ఇంటికి పిలిపించుకున్నామని, వారి భవిష్యత్తు కోసం మళ్లీ బయటకు పంపుతున్నా భయంగా ఉందని కన్నీటి పర్యంతమయ్యారు.

వారికి భరోసా ఇచ్చిన తనీష్ అల్లాడి, “జనసేన తరఫున,అధినేత పవన్ కళ్యాణ్ తరఫున శిరీషకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం” అని తెలిపారు. “ఇది కేవలం చౌటప్పగూడెం సమస్య కాదు.. తెలంగాణలోని ప్రతి ఆదివాసీ తల్లి భయం. ఆడపిల్లను కన్న ప్రతి తల్లి భయం. ఉకె శిరీషకు న్యాయం జరిగే వరకు తెలంగాణలో జనసేన పోరాటం ఆగదు” అని తనీష్ అల్లాడి స్పష్టం చేశారు.







గంభీర్‌కు విశ్రాంతి.. ఆసియా గేమ్స్‌లో టీమిండియాను నడిపించేది ఈ దిగ్గజమే!

- **ఆసియా గేమ్స్‌కు వీవీఎస్ లక్ష్మణ్ కోచ్**
- **లక్ష్మణ్‌కు ముగ్గురు సహాయకులు**
- **మహిళల జట్టుకు కోచ్‌గా అమోల్ ముజుందార్**
- **డిఫెండింగ్ ఛాంపియన్లుగా భారత్**
- **సెప్టెంబర్ 19న క్రికెట్ పోటీలు ప్రారంభం**

డిడి9 వార్త :

ఆసియా క్రీడల్లో భారత పురుషుల క్రికెట్ జట్టుకు మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ ప్రధాన కోచ్‌గా వ్యవహరించనున్నారు. ఐచినగోయా వేదికగా జరగనున్న ఆసియా గేమ్స్‌కు భారత బృందాన్ని కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. మొత్తం 768 మంది సభ్యులతో కూడిన భారత బృందంలో 503 మంది క్రీడాకారులు, 246 మంది అధికారులు, సహాయక సిబ్బంది, 19 మంది కంటింజెంట్ సిబ్బంది ఉన్నారు.

ఆసియా గేమ్స్ సమయంలో రెగ్యులర్ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు విశ్రాంతి ఇవ్వనున్నారు. సెప్టెంబర్ 27 నుంచి వెస్టిండీస్‌తో భారత్ వైట్‌బాల్ సిరీస్ ప్రారంభం కానున్న నేపథ్యంలో గంభీర్‌కు విరామం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆయన స్థానంలో లక్ష్మణ్ భారత పురుషుల జట్టు బాధ్యతలు చేపట్టనున్నారు. లక్ష్మణ్‌కు సునీల్ జోషి, హృషీకేశ్ కనిత్కర్, శుభదీప్ ఘోష్ సహాయకులుగా వ్యవహరిస్తారు. మహిళల జట్టుకు అమోల్ ముజుందార్ హెడ్ కోచ్‌గా వ్యవహరించనున్నారు.

ఇటీవలే జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌లోనూ లక్ష్మణ్ భారత జట్టుకు కోచ్‌గా వ్యవహరించారు. ఇంగ్లాండ్‌తో వైట్‌బాల్ సిరీస్ తర్వాత గంభీర్‌కు విశ్రాంతి ఇచ్చిన సమయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఆసియా గేమ్స్‌లో భారత పురుషుల, మహిళల జట్లు డిఫెండింగ్ ఛాంపియన్లుగా బరిలోకి దిగనున్నాయి. 2022 హాంగ్‌జౌ ఆసియా గేమ్స్‌లో రెండు జట్లు స్వర్ణ పతకాలు సాధించాయి. అప్పుడు పురుషుల జట్టుకు రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వం వహించగా.. మహిళల జట్టుకు హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యం వహించారు.

మరోవైపు ఆసియా గేమ్స్‌లో క్రికెట్ జట్లకు వసతి ఏర్పాట్లపై ఆందోళనలు వ్యక్తమైన నేపథ్యంలో జపాన్ క్రికెట్ సంఘం సీఈవో నవోకి అలెక్స్ మియాజీ కీలక వివరణ ఇచ్చారు. గదుల కొరత ఉన్నప్పటికీ పాల్గొనే జట్లకు హోటల్ వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 3 వరకు టీ20 క్రికెట్ పోటీలు జరగనున్నాయి. జట్లు కోరుకుంటే తమకు నచ్చిన వసతిని స్వయంగా ఏర్పాటు చేసుకునే అవకాశం కూడా ఉందని మియాజీ చెప్పారు.



బౌలింగ్ రనప్ కోసం 100 కి.మీ. పరుగు.. గిన్నిస్ రికార్డుకు క్రికెటర్ సాహసం..

- **ప్రపంచంలోనే అత్యంత పొడవైన బౌలింగ్ రనప్ కోసం ఓ క్రికెటర్ ప్రయత్నం**
- **గిన్నిస్ రికార్డు కోసం ఏకంగా 100 కిలోమీటర్లు పరుగెత్తిన సామ్ బొడొవానో**
- **14 గంటల పాటు సాగిన ఈ పరుగుతో క్యాన్సర్ ఛారిటీ కోసం నిధుల సేకరణ**
- **ప్రస్తుత రికార్డు కంటే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ దూరం పరిగెత్తిన వైనం**
- **రికార్డు గుర్తింపు కోసం గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సమీక్షించాల్సి ఉంది**

డిడి9 వార్త :

క్రికెట్‌లో ఒక బంతి వేయడానికి బౌలర్ తీసుకునే రనప్ ఎంత ఉంటుంది? కొన్ని అడుగులు లేదా మహా అయితే ఓ 2030 గజాలు. కానీ, ఇంగ్లాండ్‌కు చెందిన ఓ క్రికెటర్ మాత్రం ప్రపంచ రికార్డు నెలకొల్పేందుకు ఏకంగా 100 కిలోమీటర్లు (62 మైళ్లు) పరుగెత్తాడు. సుదీర్ఘమైన బౌలింగ్ రనప్‌తో గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించేందుకు ఈ సాహసానికి పూనుకున్నాడు.

సర్రేలోని హోర్ప్‌ల్స్‌డన్‌కు చెందిన సామ్ బొడొవానో అనే క్రికెటర్ ఈ అరుదైన ఫీట్‌కు ప్రయత్నించాడు. శనివారం లండన్‌లోని ప్రఖ్యాత లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో తన పరుగును ప్రారంభించి, 14 గంటల పాటు నిరంతరాయంగా పరిగెత్తి ఆదివారం వోకింగ్‌లోని వ్యాలీ ఎండ్ క్రికెట్ క్లబ్‌కు చేరుకున్నాడు. అక్కడ తన తండ్రికి తొలి బంతి వేసి తన రికార్డు ప్రయత్నాన్ని ముగించాడు. ఈ సాహసం వెనుక ఒక మహత్తర కారణం కూడా ఉంది. రూత్ స్ట్రాస్ ఫౌండేషన్ అనే క్యాన్సర్ ఛారిటీ కోసం నిధులు సేకరించడమే ఈ పరుగు ముఖ్య ఉద్దేశం. ఈ ప్రయత్నం ద్వారా బొడొవానో దాదాపు 6,000 పౌండ్స్ (భారత కరెన్సీలో సుమారు రూ. 7.64 లక్షలు) సేకరించాడు.

"చాలా అలసిపోయాను, రాత్రులు నిద్ర కూడా సరిగా లేదు. కానీ ఒక గొప్ప కారణం కోసం ఇదంతా చేశానన్న సంతృప్తి ఉంది" అని బొడొవానో తన అనుభవాన్ని పంచుకున్నాడు. ఈ రికార్డుకు అధికారిక గుర్తింపు లభించాలంటే కొన్ని కఠిన నిబంధనలు పాటించాలి. పరుగంతా పూర్తి క్రికెట్ దుస్తుల్లో, చేతిలో బంతి పట్టుకుని ఉండాలి. పరుగు ముగిశాక తప్పనిసరిగా ఒక మ్యాచ్ ఆడాలి. బొడొవానో ఈ నిబంధనలన్నింటినీ పాటించాడు. అయితే, ఈ రికార్డు ఇంకా అధికారికంగా నమోదు కాలేదు. బొడొవానో సమర్పించిన ఆధారాలను క్షుణ్ణంగా సమీక్షించి, ధ్రువీకరించడానికి సుమారు రెండు వారాల సమయం పడుతుందని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధి తెలిపారు. ఆ తర్వాతే అధికారికంగా రికార్డును గుర్తిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం అత్యంత పొడవైన బౌలింగ్ రనప్ (పురుషుల విభాగంలో) రికార్డు టామ్ డన్ పేరిట ఉంది. అతను 2024 ఆగస్టులో 24 కిలోమీటర్లు (15 మైళ్లు) పరిగెత్తి ఈ రికార్డు నెలకొల్పాడు. బొడొవానో ప్రయత్నం ప్రస్తుత రికార్డు కంటే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ దూరం కావడం విశేషం.



నా జీవితంలో ఆ ఒక్క లోటు ఉండిపోయింది..



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఖాన్ ఇటీవల 'సింగం అగైన్'తో అలరించారు. త్వరలోనే పృథ్వీరాజ్ సుకుమారన్‌తో కలిసి మేఘనా గుల్జార్ దర్శకత్వంలో 'దాయరా' అనే క్రైమ్ డ్రామాలో కనిపించనున్నారు. ఈ సినిమా సెప్టెంబర్ 18న థియేటర్లలోకి రానుంది. ఈనేపథ్యంలో.. ప్రమోషన్స్‌లో పాల్గొన్న కరీనా కపూర్ ఎమోషనల్ కామెంట్స్ చేశారు. తన కెరీర్‌లో ఎన్నో అద్భుతమైన విజయాలు సాధించినప్పటికీ, చిన్నతనంలో తీసుకున్న ఒక నిర్ణయం పట్ల ఇప్పటికీ పశ్చాత్తాపపడుతున్నట్లు తెలిపారు. తాను సరిగ్గా చదువు పూర్తి చేయకపోవడం ఇప్పటికీ తనను వెంటాడుతోందని ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో ఓపెన్ అయ్యారు.

సినిమాల్లోకి వచ్చాక పూర్తిగా నటనపైనే దృష్టి పెట్టడంతో 11వ తరగతి తర్వాత చదువును మధ్యలోనే ఆపేయాల్సి వచ్చిందని తెలిపారు. ఈ విషయం గురించి ఎవరైనా హేళన చేసినా ..అప్పట్లో ఒక నటిగా తనను తాను నిరూపించుకోవడానికి తన మనసు చెప్పిన మాటే విన్నానని కరీనా పేర్కొన్నారు. అయితే చదువును పూర్తి చేయకపోవడం తనకు పెద్ద లోటుగానే మిగిలిపోయిందని ఈ విషయంలో తాను ఇప్పటికీ బాధపడుతున్నట్లు ఆమె వివరించారు. అందుకే తన కొడుకులు ముందుగా చదువు పూర్తి చేశాకే తమకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకోవాలని స్పష్టంగా చెప్పినట్లు వెల్లడించారు. భారత్‌లో బాలికల విద్యకు సంబంధించి ఐక్యరాజ్యసమితి (UNICEF) ప్రచారం కోసం తనను సంప్రదించినప్పుడు, తన జీవితంలో ఉన్న ఆ లోటు కారణంగానే వెంటనే ఒప్పుకున్నానని చెప్పారు.

'ది ప్యారడైజ్', 'ఐ యామ్ గేమ్', 'Suriya48', 'ఇమ్మోర్టల్' వంటి వరుస చిత్రాలతో బిజీగా ఉన్న కాయదు లోహర్.. ఇటీవల ఓ వివాదంలో చిక్కుకున్నారు. మ్యూజిక్ డైరెక్టర్, నిర్మాత, నటుడు జీవీ ప్రకాశ్ కుమార్, కాయదు లోహర్ జంటగా నటించిన రొమాంటిక్ లవ్ స్టోరీ అండ్ థ్రిల్లర్ మూవీ 'ఇమ్మోర్టల్'. ఈ సినిమా ప్రమోషన్స్‌కు హీరోయిన్ దూరంగా ఉండటంతో ఆమెపై నెట్టింట తీవ్రమైన ట్రోల్స్ వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కాయదు ఈ వివాదంపై స్పందిస్తూ షాకింగ్ కామెంట్స్ చేసింది.

'అసలు ఈ విషయం గురించి ప్రజలు ఎందుకు మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడం లేదు.. ఎందుకంటే 'ఐ యామ్ గేమ్' ప్రమోషన్ల కోసం నాకు ఆ ఒక్క రోజే అందుబాటులో ఉంది.. కానీ 'ఇమ్మోర్టల్' టీమ్ దగ్గర కూడా ఆ తేదీ ఖాళీగా లేదు.. నేను 'ఐ యామ్ గేమ్' ప్రమోషన్లకు వెళ్లాను.. ఆ తర్వాత మరో సినిమా షూటింగ్‌లో పాల్గొన్నాను. అందువల్ల, నేను 'ఇమ్మోర్టల్' ప్రమోషన్‌లో పాల్గొనలేకపోయాను.. దీని గురించి ఎవరికీ వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదని నాకు అనిపించింది.. ఎందుకంటే 'ఐ యామ్ గేమ్' ప్రమోషన్లు జరిగినప్పుడు కూడా నేను కొన్నింటికి హాజరు కాలేదు.. ఏ సినిమా ముఖ్యమైనది, ఏది కాదు అనే విషయంలో ప్రజలకు రకరకాల అభిప్రాయాలు ఉంటాయి.. అది సహజమే.. ఇలాంటి వాటికి నేను అలవాటు పడ్డాను.. అందుకే ఎవరికీ సమాధానం చెప్పాలి అనుకోవడం లేదు' అంటూ చెప్పుకొచ్చింది.



ఎవరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు..



చిత్రసీమలో ప్రతిభే ముఖ్యం!

మలుపులతో కూడిన అత్యంత ఆసక్తికరమైన కథతో 'మా రాముడు అందరివాడు' తెరకెక్కిందన్నారు సీనియర్ నటుడు సుమన్. ఆయన ఓ కీలక పాత్రధారిగా... శ్రీరామ్, స్వాతి మందాడి జంటగా రూపొందిన సినిమానే 'మా రాముడు అందరివాడు'. యద్దనపూడి మైకిల్ దర్శకత్వం వహించారు. అనుముల లక్ష్మణరావు, పల్లకొండ శ్రీరాములు నిర్మించారు. ఈ చిత్రం ఈ నెల 4న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో విడుదలకు ముందస్తు వేడుక జరిగింది. నటుడు సుమన్ మాట్లాడుతూ "చిత్ర పరిశ్రమలో గ్లామర్‌కంటే ప్రతిభే ముఖ్యం. ఈ సినిమా హీరో శ్రీరామ్‌లోనూ మంచి ప్రతిభ ఉంది. రెండు పాత్రల్లో ఆయన మంచి నటనని ప్రదర్శించార"న్నారు.



ఆ చిత్రానికి నేనే దర్శకత్వం వహిస్తా!



ఆరు నుంచి... అరవయ్యేళ్ల వయసున్న ప్రేక్షకుల వరకూ అందరికీ నచ్చేలా మా 'రోమాంచకం' ఉంటుందన్నారు సుమంత్ ప్రభాస్. ఆయన కథానాయకుడిగా... ప్రముఖ దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా సమర్పణలో రూపొందిన సినిమానే ఇది. వేణుగోపాల్ రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రణయ్‌రెడ్డి వంగా నిర్మాత. గురువారం ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా సుమంత్ ప్రభాస్ బుధవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటిస్తూ...

"కుటుంబంతో కలిసి చూసినా, స్నేహితులతో కలిసి చూసినా హాయిగా నవ్వుకుంటూ ఆస్వాదించే సినిమాలు కొన్ని ఉంటాయి. అలాంటి సినిమానే 'రోమాంచకం'. హైదరాబాద్ కుర్రాడి కథ. డిగ్రీ పూర్తయ్యాక స్టార్టప్ కంపెనీని మొదలుపెట్టే ఆలోచనలో ఉన్న ఓ యువకుడి కథతోనే ఈ చిత్రం రూపొందింది. సినిమా పూర్తయ్యాక సందీప్ అన్న చూశారు. 'అమాయకత్వం, ఆవేశం, ఉత్కంఠ ప్రదర్శిస్తూనే ఓ హీరోలా తెరపై కనిపించడం అంటే మాటలు కాదు. చాలా బాగా చేశావు' అని మెచ్చుకున్నారు. ఇప్పటివరకూ నాకు దక్కిన అత్యుత్తమ ప్రశంస అది. మొన్న వేదికపై కూడా అదే మాట చెప్పారు. కథానాయకుడు ప్రభాస్‌కి నేను ఫ్యాన్‌బాయ్‌ని. అందుకే నా పేరుకి ఆయన పేరుని జోడించుకున్నా. నిన్ననే ప్రభాస్ అన్నని కలిశాం. వాళ్లింటికి వెళితే ఆయన ఎలా ఆతిథ్యం ఇస్తారో అందరికీ తెలుసు. ఆ అంచనాల్ని మించి ఆయన మమ్మల్ని చూసుకున్నారు. ఒక్కసారిగా నా ప్రయాణ మంతా గుర్తొచ్చింది, కళ్లల్లో నీళ్లు తిరిగాయి. ఈమధ్యే నన్ను దృష్టిలో ఉంచుకునే నేనొక కథ రాశా. అది ఎప్పుడు చేయాలా అని ఆలోచిస్తున్నా. ఆ చిత్రానికి నేనే దర్శకత్వం వహిస్తా. ప్రస్తుతం 'రాజు వెడ్స్ రాంబాయి' ఫేం సాయిలు కంపాటి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నా. ఈ నెలలోనే చిత్రీకరణ మొదలవుతుంది" అన్నారు.

అమ్మాయిలకే కాదు అబ్బాయిలకు ఆ వేధింపులు తప్పవు..

'మా ఊరి పొలిమేర' సినిమాతో ఓవర్‌నైట్ స్టార్‌డమ్ తెచ్చుకున్న గ్లామరస్ భామ కామాక్షి భాస్కర్ల. ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే ఫుల్ ఫేమ్ రాబట్టుకున్న ఆమె.. ఇటీవల 'అగధ' చిత్రంతో మెప్పించారు. ఇక గత కొద్దికాలంగా వరుస ఇంటర్వ్యూలో పాల్గొంటూ వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా, కామాక్షి టాలీవుడ్‌లో జరిగే కమిట్‌మెంట్ వ్యవహారాలపై షాకింగ్ విషయాలను పంచుకున్నారు. అన్ని ఇండస్ట్రీలలోనూ ఆఫర్ల నెపంతో వేధించే సంస్కృతి ఉందనేది నిరాకరించలేని నిజమని కామాక్షి చెప్పారు. అయితే అసలైన నిర్మాతల కంటే కూడా.. కేవలం చేతిలో డబ్బు ఉండి ఇండస్ట్రీలోకి వచ్చే కొందరు వ్యక్తులే నటీనటులను మోసం చేస్తుంటారని మండిపడ్డారు. సినిమా తీయడం ఒక కళ అని, కానీ కొందరు డబ్బు చూసుకుని హీరోయిన్లుగా మారాలనుకునే అమ్మాయిలను కమిట్‌మెంట్స్ పేరిట ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ తరహా వేధింపులు కేవలం నటీమణులకే కాకుండా, డైరెక్టర్లు అవ్వాలనే కలలతో వచ్చే యువకులకు కూడా ఎదురవుతాయని వెల్లడించారు. తన కెరీర్ ప్రారంభంలో జరిగిన ఒక విచిత్రమైన సంఘటనను ఈ సందర్భంగా ఆమె గుర్తుచేసుకున్నారు. "నేను ఇండస్ట్రీకి కొత్తగా వచ్చినప్పుడు ఎవరైనా కమిట్‌మెంట్ అని అడిగితే.. నాకు పని పట్ల ఉన్న నిబద్ధత గురించి అడుగుతున్నారేమో అనుకునేదాన్ని. అందుకే నేను వర్క్ పట్ల చాలా కమిటెడ్‌గా ఉంటానని చెప్పేదాన్ని. కానీ ఆ మాట వెనుక ఉన్న అసలైన నీచమైన అర్థం తెలుసుకోవడానికి నాకు మూడేళ్లు పట్టింది" అని కామాక్షి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ఈసారి హిట్ కొడుతున్నాం.. కార్తీ కామెంట్స్‌తో 'సర్దార్2'పై పెరిగిన అంచనాలు



మూడేళ్లుగా ఎదురుచూస్తున్న నా తమ్ముళకు ఈసారి పక్కా హిట్ ఇస్తాను అంటున్నాడు కోలీవుడ్ స్టార్ హీరో కార్తీ. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'సర్దార్-2'. బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న 'సర్దార్' చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న ఈ మూవీకి పి.ఎస్. మిత్రన్ దర్శకత్వం వహించాడు. ఇప్పటికే ఇందులో నుంచి వచ్చిన ప్రతి అప్డేట్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకోగా.. భారీ అంచనాల మధ్య సెప్టెంబర్ 10న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధం అవుతున్నది. ఈ క్రమంలోనే తాజాగా ప్రమోషన్స్‌లో పాల్గొన్న కార్తీ 'సర్దార్-2'పై తాను ఎంత నమ్మకంగా ఉన్నానో తెలిపి ఫ్యాన్స్‌లో మరింత ఉత్సాహం నింపారు. ఈమేరకు చెన్నైలో జరిగిన సర్దార్-2 ప్రమోషనల్ ఈవెంట్‌లో పాల్గొన్న కార్తీ మాట్లాడుతూ.. 'నా అభిమానులు నన్ను పక్కా యాక్షన్ సినిమాల్లో చూడటానికి ఇష్టపడతారు. అయినప్పటికీ నేను చేసిన 'మెయ్యళగన్' (సత్యం సుందరం) చిత్రాన్ని వారు ఎంతోగానో ఆదరించారు. ఇక నలన్ కుమారసామి లాంటి ప్రతిభావంతుడైన దర్శకుడిని ప్రోత్సహించాలనే 'వా వాథియార్' చేశాను అది అంతగా హిట్ అందుకోలేదు. అలాగే రాజుమురుగన్ కాంబినేషన్‌లో ఒక మంచి సినిమా చేయాలనే ఉద్దేశంతో 'జపాన్' చేశాను. 'ఆవేశం' తరహాలో ఆ సినిమా ఉంటుందని భావించాను కానీ అనుకున్నట్లుగా రాలేదు. గత మూడేళ్లుగా అభిమానులకు తగిన విందు అందించలేకపోయాను అనే అసంతృప్తి నాలో ఉంది. అయితే ఈసారి 'సర్దార్ 2' విషయంలో ఎలాంటి లోటు ఉంచలేదు.. ఈసారి హిట్ కొడుతున్నాం' అంటూ ఆశ భావం వ్యక్తం చేశాడు కార్తీ.

సైకలాజికల్ థ్రిల్లర్‌లో త్రిష



భాషలతో సంబంధం లేకుండా వైవిధ్యమైన పాత్రల్లో నటిస్తూ.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కథానాయిక త్రిష. ప్రస్తుతం ఆమె ఖాతాలోకి మరో ప్రాజెక్టు చేరింది. రాజా కృష్ణ మేనన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఓ చిత్రంలో త్రిష నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది చిత్రబృందం. ఈ నేపథ్యంలో సామాజిక మాధ్యమాల వేదికగా దర్శకుడు, త్రిష కలిసి ఉన్న ఒక ఫొటోను పంచుకుంది. "కొత్త కథ ప్రారంభం. పనోరమా స్టూడియోస్ వారి తొలి తమిళ చిత్రం అధికారికంగా ప్రారంభమైంది. త్రిష, రాధికా శరత్‌కుమార్, అపర్ణా బాలమురళి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా.. సైకలాజికల్ థ్రిల్లర్, మిస్టరీ, అంశాలను మేళవించి హారర్‌తో కూడిన కథను మీకు అందిస్తుంది" అనే వ్యాఖ్యను జోడించింది. ప్రస్తుతం త్రిష 'విశ్వంభర' చిత్రంలో నటిస్తోంది.

This newspaper/periodical is published by BATHULA KUMAR RAJA from PLOT 620, ROAD NO. 34, SURVEY OF INDIA AYYAPPA SOCIETY, CHANDA NAIK NAGAR, MADHAPUR, RANGAREDDY, TELANGANA - 500204. on behalf of BATHULA KUMAR RAJA, edited by BATHULA KUMAR RAJA and printed by NAGAVARAM SREENIVAS RAO at GARUDA PRINTERS, at H.NO.2-86/1, PLOT NO 26-SP, SY NO 420, SAGAR HIGH WAY, RAGANNAGUDA VILLEGE, ABDULLAPUR MANDAL, RANGAREDDY, TELANGANA - 502510.